

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 7-08-2026 పేజీలు : 16


## ప్రభుత్వ పాఠశాల తరగతి గదిలో

# పాము కాటు

## మూడో తరగతి విద్యార్థి మృతి



**- నారాయణపేట జిల్లా ఎక్నాస్‌పూర్‌లో ఘటన..**

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి..**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర) ఆగస్టు 06: నారాయణపేట జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వ పాఠశాల తరగతి గదిలో పాము కాటు వేయడంతో మూడో తరగతి విద్యార్థి మృతి చెందాడు.

10 పేజీలో...

ఎంసీ ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఢ ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా (౹ూబూూ) జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (+ూజ) మేజర్ జనరల్ జి. శ్రీనివాస్.



## ప్రజాకవి గద్దర్ వర్ధంతి సందర్భంగా

# ఘన నివాళులు



ప్రజాకవి గద్దర్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. గద్దర్ ఆటా-పాటా తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తన పాటల ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపారని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం తన గళాన్ని వినిపించిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయని అన్నారు.పాటను ప్రజా ఉద్యమానికి ఆయుధంగా మార్చిన అరుదైన వ్యక్తిత్వం గద్దర్ ది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# అన్ని రోడ్ నెట్వర్క్‌ను ఒకే సిస్టమ్‌లో తీసుకు రావాలి..



**● ఎంసి ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో హెచ్ఎం డి ఏ / హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (HRDCL) అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష**

10 పేజీలో...

## అంతరాష్ట్ర

# దొంగ అరెస్ట్..

## పోలీసుల చాకచక్యంతో పట్టివేత



5 పేజీలో...

**- అంతరాష్ట్ర దొంగ ఆటకట్టించిన పోలీసులు**

**- నిందితుడిని మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు**

**-కుకునూరుపల్లి పోలీసులను అభినందించిన సీపీ రష్మీ పెరుమాల్**

కుకునూరుపల్లి, ఆగష్టు 06,విజన్ ఆంధ్ర : ఎట్టకేలకు వరుస కార్ల దొంగతనాలకు పాల్పడుతున్న కుకునూరుపల్లి పోలీసులు చెక్ పెట్టారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాదే

5 పేజీలో...

**- గౌరవెల్లి కాలువల భూసేకరణకు రైతులు సహకరించాలి**

**- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభిస్తాం**

**- బిసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కోహెడ విజన్ ఆంధ్ర ఆగస్టు 06: సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ధర్మసాగర్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. తంగళ్ళపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం పూర్తయ్యల చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కోహెడ మార్కెట్ యార్డ్ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు.



## తాసిల్దార్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి వేడుకలు ..

కొండాపూర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 06 : తెలంగాణ సిద్ధాంతకర్త, మేధావి, ఉద్యమకారుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతిని కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ సర్ చిత్రపటానికి తాసిల్దార్ అశోక్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనియాడారు. తెలంగాణ కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడిగా ఆయనను గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని జయశంకర్ సర్ ఆశయాలను ఆచరణలో కొనసాగించాలని సంకల్పించారు. తెలంగాణ అభివృద్ధికి ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

## తన సొంత భూమి ని ఆక్రమించారు.

**- మాజీ కౌన్సిలర్ అలీమోద్దీన్..**



బోధన్, ఆగష్టు 06(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్కు చెందిన మాజీ కౌన్సిలర్ అలిమోద్దీన్ తన భూ వివాదంపై బుధవారం తన నివాసంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. 120 సర్వే నంబర్‌లోని తన సొంత ఎకరం నర భూమిని రఫీ, ఫహీ, సమీర్‌లు అక్రమంగా ఆక్రమించారని ఆరోపించారు. పట్టణంలోని బెల్లాల్ తర్ప సమీపంలోని తన స్థలంలో వారు అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చివేశామన్నారు. ఈ ఘటనతో తన కుమారుడు, తమ్ముడిపై వారు దాడి చేసి గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమికి సంబంధించి హైకోర్టు ఆదేశాలు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు తన దగ్గర ఉన్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేసి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## చౌటకూర్ లో ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు

చౌటకూర్ , ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండల కేంద్రంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను అధికారులు స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బలపరుస్తూ ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పోషించిన పాత్రను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేసే దిశగా అందరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా ఆరుతడి పంటలను సాగు చేయాలి

## -- మండల వ్యవసాయ అధికారి రాము

మార్కుక్ ఆగస్టు 06,(విజన్ఆంధ్ర) : మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గురువారం నాడు మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము,వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు రైతులతో కలిసి కంది పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా కంది,పెసరు,మినుము,జొన్న,సజ్జ,మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. అలాగే కంది పంటలో ప్రారంభ దశలో కలుపు నివారణ,సమతుల్య ఎరువుల వినియోగం,పురుగు,తెగుళ్లను ఎప్పటికప్పుడు గమనించి వ్యవసాయ శాఖ అధికారుల సూచనల



మేరకు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు,స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బూడిద మాణిక్యం,యాదగిరి తదితరులున్నారు.

# భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**- రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ.**
**- నందిగామలో ఘనంగా ఏక్ పేడ్ మా కే నామ్ పే కార్యక్రమం.**
**- నందిగామ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్.**

నందిగామ:ఆగస్టు 06(విజన్ ఆంధ్ర న్యూస్); పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో అవసరమని,భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు,నందిగామ స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ టీచర్ రవి,పాఠశాల ఉపాధ్యాయ బృందం సమన్వయంతో విద్యార్థులతో కలిసి ఈ బృహత్తర మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు,స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ హాజరైన మొక్కలు నాటారు. అదేవిధంగా విద్యార్థులకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన కన్న తల్లి ప్రేమకు గుర్తుగా,పర్యావరణ పరిరక్షణలో భాగంగా కనీసం ఒక మొక్కను నాటి దాన్ని వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు మానవాళి మనుగడకు ప్రాణాధారమని, స్వచ్ఛమైన గాలి వర్షాల సమతుల్యత మరియు జీవ వైవిధ్యానికి చెట్లే మూలమని తెలిపారు. అదేవిధంగా



గ్రామంలోని ప్రజలు పచ్చదనం పరిశుభ్రత కోసం తమ పరిసరాల్లో చెట్లను పెంచాలని సూచించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపి,స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరి రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కేమోని రామచంద్రయ్య,వార్డుసభ్యులు శివగాళ్ల ప్రవీణ్, కిట్టు,అగ్గి ప్రసాద్ గౌడ్,బొమ్మగాళ్ల నరసింహ, నాయకులు జంగయ్య,అగ్గి సురేష్ గౌడ్,కుమ్మరి సురేష్,నరేందర్ రెడ్డి,చెన్నగొల్ల అశోక్,అఖి రెడ్డి, అగ్గి కృష్ణ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ భవనాన్ని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే

బోథ్. ఆగస్టు 6. (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ఐసీడీఎస్ కార్యాలయం బోథ్ లోనే కొనసాగుతుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బోథ్ నుండి ఐసీడీఎస్ కార్యాలయం తరలిపోతుందని వచ్చిన వార్తలకు ఆయన స్పందించారు. గురువారం ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శిథిలావస్థ లో ఉన్న ఐసీడీఎస్ భవనాన్ని పరిశీలించారు. అంతకుముందే నూతన భవన నిర్మాణానికి సంబంధించి మంత్రి సీతక్కను కలిసి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. తాత్కాలికంగా ఐసీడీఎస్ కార్యాలయం, పంచాయతీ రాజ్ డీఈ కార్యాలయాల కొనసాగింపు కొరకు రూ. 20 లక్షలతో ఎంపిడివో కార్యాలయంపైన నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఐసీడీఎస్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ కార్యాలయం, పంచాయతీ రాజ్ డీఈ కార్యాలయాలపై అధికారులతో ప్రజా ప్రతినిధులతో చర్చించారు. అనంతరం ఎంపిడివో కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగస్తులతో మాట్లాడి పలు అంశాలపై



ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, సీడీపీవో, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు సుధీర్ రెడ్డి, రాజు, రవీందర్, బాబులాల్, సంజీవ్, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలుక రాజు, విడిసి చైర్మన్ పోతన్న, మెడిచేల్మా ప్రవీణ్, రమణ రెడ్డి, బత్తుల రమేష్, గంగమల్లు, సంజీవ్, సందీప్, సుజీల్ తో పాటు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు చెల్లిస్తావా! రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తావా ?

**- 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేయాలి - బీజేవైఎం డిమాండ్**

**- గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్**

గజ్వేల్, 06 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫీజుల బకాయి బీజేపీ లాడాయి కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు గజ్వేల్ పట్టణంలో బిఎంఆర్ డిగ్రీ, విశ్వతేజ, ప్రగతి జూనియర్ కాలేజ్ సంతకాలు సేకరణ మిస్డ్ కాల్ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంతకాల సేకరణ మిస్డ్ కాల్ ఇచ్చి కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజుల బకాయిల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఉద్యోగాలు అడిగిన యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరాశ మాత్రమే మిగిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న పరిస్థితులకు నైతిక బాధ్యత వహించాలని విమర్శించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా ఆ హామీ అమలులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని పేర్కొన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగులకు ఇచ్చిన మాట ఏమైంది? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, నియామకాల క్యాలెండర్ వంటి అంశాలపై



ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని, యువత భవిష్యత్తుతో చెలగాటమాడటం మానుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు బీజేవైఎం పోరాటం ఆగదని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మనోహరాబాద్ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్, బీజేవైఎం జిల్లా నాయకులు సదానంద్ గౌడ్, రెడ్డిమైన లింగం, ఆర్కే యాదవ్, బబ్బురి రవీందర్ గౌడ్, బీజేపీ గజ్వేల్ పట్టణ, మండల కుకునూరుపల్లి, మండల నాయిని సందీప్ కుమార్, బార్ అరవింద్, బోనాల రాజు, బీజేవైఎం నాయకులు మంద వెంకట్, నరేష్ గౌడ్, మహేష్ చారి, ప్రవీణ్, మెతుకు కరుణాకర్, సాయికిరణ్, రాజేశ్వర్ చారి, మలిపెద్ది రమేష్, చందు, అఖిల్, కొనమైన అరుణ్, రొట్టెల రాహుల్, సుదర్శన్, సందీప్ కుమార్, హరిబాబు, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరు గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు



సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని అమ్మవారి బోనం ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలను కలిగి ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు.

గ్రామంలోని ప్రతి ఇంటిలోని మహిళలు అమ్మవారికి బోనాలు గ్రామంలోని మహిళలందరూ ఊరేగింపుగా పోచమ్మ తల్లికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. జోగిని సాయి ప్రియ శివశక్తులు అవతారంతో అందర్నీ ఆకర్షించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, సర్పంచ్ నాయికోటి లావణ్య మధు, ఉపసర్పంచ్ విట్టల్, వార్డు మెంబర్లు నాగేష్, భరత్, రమేష్, అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, మాజీ ఎంపిటిసి శివకుమార్, లలిత, గ్రామ పెద్దలు రాఘవేందర్, బాలయ్య, లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ రాజకుమార్, సంగమేశ్వర్, నర్సింలు, కృష్ణ, రమేష్, మానయ్య, నారాయణ గౌడ్ గ్రామంలోని పెద్దలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువుల బుకింగ్‌కు కొత్త యాప్ రైతులు సహకరించాలి

**- మండల వ్యవసాయ అధికారి**

విజన్ ఆంధ్ర -- సిర్గాపూర్, ఆగస్టు 6: ఎరువుల కొనుగోలు ప్రక్రియలో మరింత పారదర్శకత, సౌలభ్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్ నూతన యాప్‌ను ఆగస్టు 7 నుంచి అమల్లోకి తీసుకువస్తున్నట్లు సిర్గాపూర్ మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ స్థానంలో ఈ కొత్త యాప్ ద్వారా యూరియాతో పాటు డీఏపీ , ఎస్ఎస్‌పీ ,ఎంఓపీ, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని రకాల ఎరువులను రైతులు కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు.

రైతులు తమ రైతు ఐడీ లేదా ఆధార్ ఆధారిత ఓటీపీ ద్వారా యాప్‌లో లాగిన్ అయి ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ అనంతరం రూపొందే క్యూఆర్ కోడ్‌ను డీలర్ వద్ద స్కాన్ చేయడం ద్వారా ఎరువులను పొందవచ్చని వివరించారు.పాత, కొత్త యాప్‌ల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ కొనసాగుతున్నందున ప్రారంభ రోజుల్లో ఎరువుల కొనుగోలు, విక్రయాల్లో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని, రైతులు సహకరించాలని కోరారు. నూతన యాప్ వినియోగంపై లేదా ఎరువుల కొనుగోలుకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించాలని సూచించారు. మండలంలోని రైతులందరూ ఈ నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకుని అధికారులకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.



# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈ రాజశేఖర్ నివాళి..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) :ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చార్టెడ్ అకౌంట్ ఈరవత్రి రాజశేఖర్ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాలను త్యాగాలను అనుసరిద్దాం అని ఆయన అన్నారు. అధిక శాతం ఉన్న బీసీలందరూ ఆయన స్ఫూర్తితో జాగృతం కావాలన్నారు కార్మికులు శ్రామికులు రైతులు విద్యార్థులు యువత ప్రజలందరూ చైతన్యవంతులు కావాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టు చేనేత చైర్మన్ గంగా మోహన్ చక్రు ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల సురేష్ కొండి రామ్ చందర్ సూకల శేఖర్ కెవి రమణ నారా గౌడ్ ఈరవత్రి సురేందర్ విట్టోబ శేఖర్ బ్యాంక్ నవీన్ సత్తన్న కర్తన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సింగూర్ డ్యామ్‌లో 4.175 టీఎంసీల నీటి నిల్వ

**- ఇన్‌ఫ్లో కంటే అవుట్‌ఫ్లో తక్కువగా ఉండడంతో స్వల్పంగా పెరిగిన నీటిమట్టం**

చౌటకూర్ ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ):- పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టుకు నీటి ప్రవాహం క్రమంగా కొనసాగుతోంది. గురువారం ఉదయం 6 గంటల సమయానికి డ్యామ్‌లో 4.175 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 515.170 మీటర్లుగా నమోదైంది. కాగా, ఈ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 523.600 మీటర్లు కాగా, మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 29.917 టీఎంసీలు.గత 24 గంటల్లో డ్యామ్‌లోకి సగటున 461 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, వివిధ అవసరాల నిమిత్తం 380 క్యూసెక్కుల నీటిని అవుట్‌ఫ్లోగా దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. అవుట్‌ఫ్లో కంటే ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉండటంతో నీటి నిల్వ స్థిరంగా ఉంటూ నీటిమట్టం స్వల్పంగా మెరుగుపడిందని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు.

## జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర : నాలుగు కోట్ల ప్రజలతో ఉద్యమ చైతన్య రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త,తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినా పూర్తి ప్రదాత ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఒంటేరు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పరకాల క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ మరియు పరకాల మండల అధ్యక్షులు పోలేపాక చందు, మున్సిపల్ వైస్ చైర్మన్ నీకు దివ్య విద్యాసాగర్,కౌన్సిలర్లు కొయ్యాడ శ్రీనివాస్,పాలకుర్తి శ్రీనివాస్ గార్లతో పాటుగా బొచ్చు సల్మాన్,జజజ కార్యదర్శి జాఫర్ రిజ్వి, సమన్వయ కమిటీ సభ్యులు మేరుగు శ్రీశైలం,చందపట్ల రాఘవ రెడ్డి,ఎ సెల్ బొమ్మకంటి చంద్రమౌళి, లక్కం వసంత,పంచగిరి హరి,గడ్డం శివకుమార్,పసుల భద్రయ్య,ఒంటేరు వరుణ్,బొచ్చు రాజు,జూపాక కిషన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఉద్యమ సాధనలో ఆ మహనీయుల సేవలు మరువలేనివి

- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ
- ప్రజాయుద్ధనౌక గద్దర్,ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



నందిగామ:ఆగస్టు 06(విజన్ ఆంధ్ర న్యూస్); తెలంగాణ ఉద్యమ సాధనలో ఆ మహనీయుల సేవలు మరువలేనివని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు.ప్రజా గాయకుడు,ప్రజా యుద్ధ నౌక గద్దర్, తెలంగాణ ఉద్యమ సూరీడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిలను పురస్కరించుకుని షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ముఖ్యఅతిధిగా హాజరై ప్రజాయుద్ధనౌక గద్దర్,ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,షాద్ నగర్ ఏఎంసీ డైరెక్టర్ చాకలి నర్సింలు,వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్,కిట్టు,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశమోని రామచంద్రి,నాయకులు అగ్గి సురేష్ గౌడ్,చించేటి శివకుమార్ జంగయ్య గౌడ్, అభిరామ్,నరేందర్ రెడ్డి,చేన్నగళ్ళ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్..

కొండాపూర్ విజన్ ఆంధ్ర ఆగస్టు 6 : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఉన్న మీ సేవా కేంద్రాన్ని తహసీల్దార్ అశోక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవలు, దరఖాస్తుల స్వీకరణ, ధ్రువపత్రాల జారీ విధానం, పెండింగ్ దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. ప్రజలకు వేగవంతంగా, పారదర్శకంగా సేవలు అందించాలని మీ సేవా కేంద్ర నిర్వాహకులకు తహసీల్దార్ సూచించారు. ప్రభుత్వ సేవల కోసం వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అనవసర జాప్యం లేకుండా నిర్ణీత గడువులో సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన సేవా రుసుములకే పరిమితం కావాలని, అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవల నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.



# అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేకంగా డయల్ 112 సేవలు

## డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం

అక్కన్నపేట, ఆగస్టు 5 (విజన్ ఆంధ్ర) డయల్ 112కు వచ్చిన ఏ అత్యవసర కాల్‌ను కూడా పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించరాదని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన అత్యవసర సేవలు అందించేందుకు డయల్ 112 వ్యవస్థను అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్–బీలో రెండు అంతస్తులను ప్రత్యేకంగా డయల్ 112 సేవల కోసం కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు చేసే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

2013లో జీవీకే సహకారంతో ప్రారంభమైన డయల్ 100 సేవలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న సింగిల్ ఎమర్జెన్సీ నంబర్ 112 వ్యవస్థగా అభివృద్ధి చెందాయని, ఇప్పుడు దీనిని అత్యాధునిక 3.0 వెర్షన్‌గా తీర్చిదిద్దుతున్నామని డీజీపీ పేర్కొన్నారు.

డయల్ 112కు కాల్ వచ్చిన వెంటనే కాలర్ ఖచ్చితమైన లొకేషన్‌ను గుర్తించేందుకు అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్‌లతో కూడిన సాంకేతిక వ్యవస్థను వినియోగిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టి, ప్రత్యేక డ్రోన్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.



సాంప్రదాయ పోలీసింగ్‌తో పాటు టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి యువ ఐపీఎస్ అధికారులు, సాంకేతిక నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి: రాదండి దేవేందర్



భూపాలపల్లి, ఆగస్టు 6 విజన్ ఆంధ్ర ) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆచరణలో అమలు చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలంగాణ విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్ పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి దినోత్సవం సందర్భంగా గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. ముల్కీ ఉద్యమం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే ఆకాంక్ష వెనుక కేవలం భౌగోళిక విభజన లక్ష్యం కాదని, నీళ్లు, నిధులు, నియామకాలపై తెలంగాణ ప్రజలకు న్యాయం జరగాలని, సామాజిక న్యాయంతో కూడిన ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే ఆయన ఆశయమని దేవేందర్ అన్నారు.

రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా ఆ లక్ష్యాలను నిరంతరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు సమాజంపైనా ఉందని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, కార్మికులు, మహిళలు గౌరవప్రదమైన జీవితం గడపగలిగే పరిస్థితులు ఏర్పడినప్పుడే జయశంకర్ సార్ కలల తెలంగాణ సాకారమవుతుందని అన్నారు.

ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, పారదర్శక పరిపాలన, సామాజిక న్యాయం, సమాన అవకాశాలే తెలంగాణ అభివృద్ధికి నిజమైన పునాదులని ఆయన పేర్కొన్నారు. జయశంకర్ సార్ పేరును స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి తెలంగాణవాడి బాధ్యత అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్ పిలుపునిచ్చారు.

# చౌటకూర్ తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు

చౌటకూర్, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నామాల కృష్ణయ్య, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బలపరుస్తూ ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ పోషించిన పాత్రను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన కలలుగన్న



ఆశయాలను సాకారం చేసే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి నిరంతరం స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ పి. సువర్ణ, పంచాయతీ కార్యదర్శి సందీప్‌గౌడ్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాలిగామలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

గజ్వేల్ నియోజకవర్గం, 05 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పరిధిలోని జాలిగామ గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్‌వాడీ టీచర్లు సునీత, అనిత ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలు అమృతం లాంటివని, పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టడం ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. తల్లిపాలలో బిడ్డకు కావలసిన అన్ని రకాల పోషకాలు లభిస్తాయని, ఇవి పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యవంతంగా ఎదగడానికి దోహదపడతాయని వివరించారు. శిశువు పుట్టిన ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్, ఉప సర్పంచ్ కొమురయ్య, వార్డు సభ్యులు, ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్లు అరుంధతి, లావణ్యలతో పాటు పలువురు గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.



## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్‌కు ఘన నివాళి

అభివృద్ధే నిజమైన నివాళి: మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ పరిగి, ఆగస్టు 6(విజన్ ఆంధ్ర ): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాదులు వేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ కొనియాడారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. తన వ్యక్తిగత, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ప్రార్థసారథి పంతులు, మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తికి చిరునామా : జయశంకర్

మందమర్రి, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తికి ఓ చిరునామా, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గుర్తు చేశారు. గురువారం జీఎం కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంఉ ద్యమ స్ఫూర్తికి చిరునామా : జయశంకర్ మందమర్రి, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తికి ఓ చిరునామా, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గుర్తు చేశారు. గురువారం జీఎం కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అధికారులు,ఉద్యోగులు ఘన నివాళులర్పించారు. అలాగే క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ,చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,కౌన్సిలర్లు,సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కాగా రామకృష్ణాపూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జయశంకర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చైర్ పర్సన్ గోడిసెల



సంధ్యారాణి,రాజా రవేష్,సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గా నిర్వహించారు.అధికారులు,ఉద్యోగులు ఘన నివాళులర్పించారు. అలాగే క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ,చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,కౌన్సిలర్లు,సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కాగా రామకృష్ణాపూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జయశంకర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,రాజా రవేష్,సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబీంద్ర పాఠశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి



ముధోల్, ఆగస్టు 06:విజన్ ఆంధ్ర : ముధోల్ లోని రబీంద్ర ప్లే స్కూల్ లో తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ ఇన్చార్జ్ హేమలత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను దేశవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప మేధావి, విద్యావేత్తగా ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత నాదే

**- గౌరవెల్లి కాలువల భూసేకరణకు రైతులు సహకరించాలి**

**- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభిస్తాం**

**- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కోహెడ విజన్ ఆంధ్ర ఆగస్టు 06: సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. తంగళ్లపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కోహెడ మార్కెట్ యార్డ్ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి 250 కోట్లు కాలువల భూసేకరణ కి విడుదల చేయడం జరిగిందని,రైతులు కాలువల భూసేకరణకి సహకరించాలన్నారు. ప్రాజెక్ట్ పై న్యాయ పరమైన చిక్కులు తొలగిపోయాయని, కుడి ఎడమ కాలువలకు సంబంధించి డిస్ట్రిబ్యూట్ కెనాల్ కి సంబంధించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది, ఈ ప్రాంత రైతాంగానికి ఈ ప్రాజెక్ట్ సాగు నీటికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బోర్ వెల్ రీఛార్జి పాయింట్స్ పెంచుకోవడం,ఆయిల్ ఫామ్ సాగు పెంచుకునే గ్రామాలకు 5 లక్షల చొప్పున ప్రోత్సాహం అందిస్తామని, గ్రామ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ వాడుకోవాలని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేస్తామని, ప్రజలంతా సహకరించాలన్నారు. టెండర్లు అయి పనులు ప్రారంభంకాని కాంట్రాక్ట్ లు రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్ సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి కాంగ్రెస్ నాయకులు శెట్టి సుధాకర్ అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలతో దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్న బీజేపీ ప్రభుత్వం

**- ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు.సీపీఐ ఆధ్వర్యంలో కృష్ణ కాలనీ, యాదవ్ కాలనీలో పాదయాత్ర ప్రారంభంలో**

**- సోతుకు ప్రవీణ్ కుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి**

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 14 వరకు జిల్లా కేంద్రంలోని అన్ని కాలనీల్లో పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొమురయ్య భవన్ నుండి కృష్ణ కాలనీ, యాదవ్ కాలనీలలో పాదయాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు వివరించడంతో పాటు, సెప్టెంబర్ 1న నిర్వహించనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చినప్పటి నుంచి దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలకు మాత్రమే అనుకూలంగా పాలన సాగిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు నిరుద్యోగం చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరుగుతుంటే, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు గణనీయంగా తగ్గినా, దేశ ప్రజలకు ఆ ప్రయోజనం అందకుండా కేంద్ర ప్రభుత్వం పన్నుల పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేయడం దోపిడీ పాలనకు నిదర్శనమన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు, విద్యార్థుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని, ప్రతి పౌరుడికి నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని, రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎం ఎస్పీ ) కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను మతం, కులం పేరుతో విభజించి అసలు ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే రాజకీయాలకు దేశ ప్రజలు ఇక మోసపోరని, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు. ప్రజలందరూ సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సీపీఐ "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని సోతుకు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు నూకల చంద్రమౌళి, ఎండి జాఫర్, నేరెళ్ల జోసెఫ్, భూక్య గణేష్, కంకల గట్టయ్య, గోలి లావణ్య, పొన్నగంటి లావణ్య, పల్లెల రజిత, గడ్డం స్వరూప ,ఇటుకల శ్రీలత, పోతుగంటి స్వప్న,రాజేష్, సదానందం, పీక రవి, జనార్ధన్, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్ద పీట...

### మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి..

### బోధన్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ..



బోధన్, ఆగష్టు06 (విజన్ ఆంధ్ర) : మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి సంఘాల సభ్యుల కోసం అందించిన చీరలను బోధన్ పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మా శరత్ రెడ్డి చేతుల మీద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు పరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాము, జిల్లా ఉపాధ్యక్షులు పాషా మొయినుద్దీన్, కౌన్సిలర్లు ఆదినారాయణ, అజర్, ముషీర్ బాబా, సజీత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల ప్రభావం లేకుండా చూడాలి



పెబ్బేరు ఆగస్టు 6(విజన్ ఆంధ్ర ): విద్యార్థులపై మాదక ద్రవ్యాల ప్రభావం లేకుండా గ్రామస్తులు చూడాలని హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో గ్రామస్థులకు రహదారి భద్రత, హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి వంటి మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై కూడా చైతన్యం కల్పించారు. యువత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి బాలస్వామి,ఏపిఎం మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిట్ట నాగేంద్రం,దారపోగు వెంకటేష్,బెరికి లక్ష్మయ్య, పెద్దింటి సంజీవులు,ఆస్కని భగవంతు,దేవర్ల బుచ్చన్న పోలీస్ సిబ్బంది ప్రదీప్ కుమార్, ఆంజనేయులు కురుమయ్య, మరియు మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత...

### మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి..

బోధన్, ఆగష్టు 06 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ లు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాము, మాజీ అధ్యక్షులు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు ఆదినారాయణ, అశోక్ రెడ్డి, మీర్ గౌస్, జహీర్, మోబీన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ సార్‌కు ఘన నివాళులు..

### - చేవెళ్లలో అన్ని పార్టీల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలో వివిధ రాజకీయ పార్టీలు, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ... జయశంకర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు నివాళులర్పిస్తూ తెలంగాణ ఆవిర్భావంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఆత్మగౌరవానికి జయశంకర్ జీవితాంతం చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ సంఘం నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# ఆగస్టు 10న జరిగే" జైల్ భరో"ను జయప్రదం చేయండి

### సిపిఎం మండల కార్యదర్శి : గ్యానం వాసు



వెంకటాపురం ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు అనుకూల కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరిగే " జైల్ భరో " జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు పిలుపునిచ్చారు, గురువారం వెంకటాపురం మండల కేంద్రము లో సాధనపెల్లి దేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు .క్విట్ ఇండియా ఉద్యమస్పూర్తితో ఎందరో పోరాటయోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని బిజెపి విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తుందని అందులో భాగంగానే లేబర్ కోడ్ ల అమలకు ఫైనల్ రూల్స్ ను నోటీఫై చేసిందన్నారు. కార్మికులకు రోజువారి పని గంటలను 8 ఎనిమిది నుండి 12 గంటల వరకు పెంచుకునేందుకు యాజమాన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిందని ఆరోపించారు .

అంగన్వాడీ, ఆశ, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన పథకం, మిషన్ భగీరథ ఐకెపి విఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరోగ్యశాఖలో వివిధ స్కీములలో పనిచేస్తున్న కోటి మంది వర్కర్లకు ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు కావడానికి నోచుకునే స్థితి లేదన్నారు.

లేబర్ కోడ్స్ అమలయితే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు కార్మిక వర్గం కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకునే అంతవరకు పోరాటాలను కొనసాగించాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు, పంట రుణాల సౌకర్యం, ప్రకృతి వైపరీత్యాల నష్ట పరిహారం బీమా సౌకర్యం కల్పించాలన్నారు .

ఇటువంటి చర్యలను నిరసిస్తూ ఆగస్టు 10న జరిగే కార్యక్రమాన్ని కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహ చారి, మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, కాపుల వెంకటేశ్వర్లు, బొగట విజయ కుమార్, తోట నాగేశ్వరరావు, సోలం రంగయ్య, పర్శిక కృష్ణ, గొంది రమణయ్య, మిడెం నగేష్, కుంజా శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్..

## పోలీసుల చాకచక్యంతో పట్టివేత.

- అంతరాష్ట్ర దొంగ ఆటకట్టించిన పోలీసులు
- నిందితుడిని మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు
-కుకునూరుపల్లి పోలీసులను అభినందించిన సీపీ రష్మీపెరుమాల్

కుకునూరుపల్లి, ఆగష్టు 06,విజన్ ఆంధ్ర : ఎట్టకేలకు వరుస కార్ల దొంగతనాలకు పాల్పడుతున్న కుకునూరుపల్లి పోలీసులు చెక్ పెట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజెనపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెండ్యాల సుదర్శన్ అనే వ్యక్తి దొంగతనమే వృత్తిగా ఎంచుకొని వరుస కార్లను దొంగిలించసాగాడు.. క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లకు ఎక్కువ డబ్బుల ఆశ చూపి ఈ పనులకు పాల్పడట్టు పోలీసులు తెలిపారు. గురువారం సిద్దిపేట పోలీసు కమిషనర్ రశ్మి పెరుమాల్, గజ్వేల్ ఏసీపీ నర్సింహులు నిందితుడిని, మీడియా ముందు ప్రవేశ పెట్టారు. గత నెల మూడో తేదిన వికారాబాద్ జిల్లా బొమ్మరాస్ పేటకు చెందిన అంగోత్ తుల్జా అనే వ్యక్తి పెండ్యాల సుదర్శన్ ఎల్బి నగర్ ఫ్లై ఓవర్ కింద కార్ బుకింగ్ కోసం వేచి చూస్తుండగా, అక్కడకి తుల్జా వచ్చినట్లు అతని క్యాబ్ బుక్ చేసుకున్న అనంతరం కొమురవెల్లి దర్శనానికి వచ్చినట్లు, తిరుగు ప్రయాణంలో మంగోల్ క్రాస్ రోడ్డు వద్ద మూత్ర విసర్జనకు దిగిన కారు డ్రైవర్ ను సుదర్శన్ ఏసీ వేసి ఉంచమని చెప్పి, కార్ డ్రైవర్ దిగగానే కారు తీస్కొని పారిపోవడంతో అతను కుకునూరుపల్లి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎస్సై బాలకృష్ణ నేతృత్వంలో సాంకేతిక పరిజ్ఞానంతో దొంగ ఒడిశా లో ఉన్నట్లు గుర్తించి, అక్కడకు వెళ్లి అతన్ని అరెస్ట్ చేసి తెచ్చినట్లు తెలిపారు. మొత్తం రెండు కార్లు, ఒక బుల్లెట్ బైక్ ను స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండ్ తరలించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. దొంగను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సీఐ లతీఫ్, ఎస్సై బాలకృష్ణ, కానిస్టేబుళ్లు రమేష్, రాజు, శివ, రాజేష్, రత్నాకర్, చంద్రం, శ్రీకాంత్ లను ఆమె అభినందించారు.



## దళితుల పై దాడిని తీవ్రంగా కండిస్తున్న మెదక్ జిల్లా దాళిత సంఘాలు నాయకులు

అందోల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మెదక్ జిల్లా అల్లాదుర్గంలో దళితులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ మెదక్ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్, తక్షణమే అల్లాదుర్గం సర్పంచ్ సౌమ్య భర్త సురేష్ గౌడ్ ను మరియు వారి తమ్ముడు ప్రతాప్ గౌడ్‌హా పైన ఎస్ సిహా హావెస్టి అట్రాసిటీ కేసు చేసి తక్షణమే అరెస్టు చేయాలనీ దళిత సంఘాలు డిమాండ్ చేశారు. అరెస్టు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తలారి దేవరాజు టీపీసీసీ ఎస్ సి విభాగం కార్యదర్శి మాసనగారి నాగరాజు మాదిగ,హా నిరుడి శ్రీనివాసు జోగు సాయిలు టి ఎం ఆర్ పి ఎస్ మెదక్ జిలా అధ్యక్షుడు అరుణ్ శ్రీశైలం శ్రీరామ్, పవన్, బేడా బుడగ జంగం జన సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు పస్తం పాపయ్య, దప్పు రాజు తదితరులు పాల్గొన్నారు

## అల్లాదుర్గం మండల వ్యాప్తంగా సమస్యలకు నిలయం

**- సర్వసభ్య సమావేశంలో ఆగ్రహించిన ఆయా గ్రామాల సర్పంచులు**

**- మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ**



అందోల్ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సమస్య వలయంగా మారిందని బుధవారం నాడు మండల ప్రజా పరిషత్ ఐకెపి భవన్ లో సర్వసభ్య సమావేశంలో నిర్వహించిన ఆయా గ్రామాల సర్పంచులు అధికారులకు వారి వారి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన మండల స్పెషల్ ఆఫీసర్ పద్మ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరైన వివిధ శాఖల అధికారులకు ఆయా గ్రామాల సర్పంచులు విద్యుత్ ఇరిగేషన్ అధికారుల వల్ల నిర్లక్ష్యం జరుగుతుండడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అప్పాజీపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ రవి తమ గ్రామంలో నీరు పదిహేను రోజులకో ఒకసారి అలాగే తాండల సైతం 15 రోజుల ఒకసారి నీరు సరిపడా జరుగుతుందని తెలిపారు. దాని ద్వారా ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దానిపై దృష్టి సాధించాలని కోరారు. అలాగే అప్పాజీ పల్లి తాండకు వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జ్ ద్వారా బండ్లు కాలినడకన వెళ్లేని పరిస్థితిగా నెలకొంది. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించే దిశగా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజ అశ్విని, మండల పశు వైద్యాధికారి కే మౌనిక, ఏపీవో రుక్మిణి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సారిక, గడి పెద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అశ్విని, మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్, విద్యుత్ శాఖ అధికారి ఏఈ నవాజ్ , ఆయా గ్రామాల సర్పంచ్లు నర్సింహారెడ్డి, రవికుమార్, రేణుక , గోపాల్ రెడ్డి, సోమ్లా నాయక్ మచ్చేందర్ ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామంలో అభివృద్ధి మా లక్ష్యం



అందోల్ ఆగష్టు, 6( విజన్ ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామంలో సర్పంచ్ కారంగుల గోపాల్ రెడ్డి గ్రామ పంచాయతీ రాంపూర్ నందు గ్రామ సర్పంచ్ కారంగుల గోపాల్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలి పైన ప్రత్యేక గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అందులో 2026-2027 లో చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది ఇందులో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, గ్రామ కార్యదర్శి పరమేశ్వర్,గ్రామ ఉప సర్పంచ్ గొండ సాయిలు వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్, రమేష్,సాయిలు,మొగలమ్మ , నవీన్, మరియు శ్రీనివాస్ గౌడ్, అంగన్వాడీ టీచర్ లు సైదా బేగం ప్రమీల ఆశ వర్కర్ ఆయా ఏఎన్ఎం ,ఆశ వర్కర్ , మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ముధోల్, ఆగస్టు06:విజన్ ఆంధ్ర : ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి 72వ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన,ఓడిన నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడని ఆయన్ను కొనియాడారు. నేడు అధికారంలో లేకున్నా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధికి పాటుపడుతున్నారని వెల్లడించారు. జననేత నియోజకవర్గ ముద్దుబిడ్డ విఠల్ రెడ్డికి ఎల్లవేళలా ప్రజల ఆశీర్వాదం ఉండి రానున్న రోజుల్లో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, సెక్రటరీ బాసీర్,పి ఎ సి ఎస్ చైర్మన్ సాయిరాం,మండల అధ్యక్షులు కిష్టయ్య,మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్,పి ఎ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,సర్పంచ్ లు షబానా ఎజాజ్ ఉద్దీన్ సర్వేష్,జై శ్రీ కాంత్ రావు, రుచిత దిగంబర్,మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మాక్దూమ్, మాజీ సర్పంచ్ లు రామ్ రెడ్డి, సాయినాథ్,గౌతమ్, నాయకులు నాగేష్,సంజు,విట్టల్ కాంబ్లె,వంశీ,విట్టల్,విశ్వంబర్,సాయినాథ్, బాబు,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు , ఎంపీటీసీ లు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి...

బోధన్, ఆగష్టు 06(విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి ని పట్టణంలోని విశ్వకర్మ భవనంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షులు బొప్పాపూర్ హనుమాన్లు చారి ల చేతుల మీదుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి త్రివేణి నాగరాజు చారి, విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి నారోజు వెంకటరమణచారి, కన్నోజ్ వార్ బాలాజీ, హున్సా ధర్మపురి చారి, కందుకూరు సత్యనారాయణ చారి, నాగ బ్రహ్మచారి, నరేష్ చారి, కృష్ణ పల్లి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**- తాడిచర్ల సెక్టార్ పరిధిలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన**



మల్హర్, ఆగష్టు 06 విజన్ ఆంధ్ర : తాడిచర్ల సెక్టార్ చిన్నతుండ్ల అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ రాధికారెడ్డి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ ఉపసర్పంచ్ పులి రామన్న మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ఇది బిడ్డకు రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. ఆరు నెలల వయసు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాతే అనుబంధ ఆహారం మొదలుపెట్టాలని సూచించారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని కోరారు. సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. పాలు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డల మధ్య బంధం బలపడుతుందని, తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధించవచ్చని వివరించారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమ, అంగన్‌వాడీ టీచర్ శారద, ఆశా కార్యకర్త రాధ, ఆయా లక్ష్మి మరియు బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే ఫీజురియంబర్స్మెంట్లను విడుదల చేయాలి

మాగనూరు మండలం (ఆగస్టు 6 విజన్ ఆంధ్ర) దీజీవీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల బకాయిలు మరియు రియంబర్స్మెంట్లను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలనీ కోరుతూ గత 10రోజుల నుండి ఫీజుల బకాయి-బిజెపి లడాయి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా నేడు మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీజేవైఎం మాగనూరు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 15000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలను విడుదల చేయాలనీ లేనిపక్షంలో మున్ముందు దీజీవీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైయం జిల్లా కార్యదర్శి ఆర్.మంజునాథ్,వార్డ్ సభ్యులు పాటిమీది భరత్,బిజెవైయం నాయకులు సుమంత్,రాజేష్ గౌడ్, కృష్ణా మండల అధ్యక్షులు వట్టేవాల సురేష్,ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు..



## స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మహాధర్నాకు చేవెళ్ల డివిజన్ నుంచి విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ బృందాన్ని మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని కోరారు. విద్య హక్కును పరిరక్షించే దిశగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, ఎస్ఎఫ్ఐ మెడికల్ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు అశోక్, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షుడు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలి

### ప్రిన్సిపాల్ కాంచనలత

చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత పిలుపునిచ్చారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ అందించిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యా రంగంలో ఆయన చూపిన మార్గదర్శకత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి, నైతిక విలువలు, ప్రజాసేవ పట్ల ఆయన ప్రదర్శించిన అంకితభావం ప్రతి విద్యార్థి జీవితానికి ఆదర్శమని చెప్పారు. తెలంగాణ



ఉద్యమానికి ఆయన అందించిన మేధోపరమైన నాయకత్వం, ఉన్నత విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. యువత జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్‌బాబు, ఎన్. విజయలక్ష్మి, విష్ణుప్రియ, మహేందర్ గౌడ్, జి. మహేందర్ గౌడ్, ఎ. కవిత, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లారంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

మల్లారం, ఆగస్టు 06 విజన్ ఆంధ్ర : తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన తాడిచెర్ల లోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో అలాగే తాడిచర్ల, ఎడ్లపల్లి, కొయ్యూరు, పెద్దతూండ్ల, మల్లారం చిన్నతూండ్ల గ్రామాల్లో జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను, అందించిన స్ఫూర్తిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సర్పంచ్ బండి స్వామి, జంగిడి శ్రీనివాస్, బండారి నర్సింగం, గడ్డం క్రాంతి, మేకల రాజయ్య ఇంచార్జి ఎంపీవో మల్లికార్జున్ రెడ్డి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు కామ బాబు, నిరంజన్ రావు, అజ్మత్ అలీ, శ్రీనివాస్, మేనం రాకేష్, శీను, ఇంగారపు శ్యామ్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 9న పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

బోథ్. ఆగస్టు 6. (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్‌లోని మాస్టర్ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఆగస్టు 9న ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆదిలాబాద్ లోని కలెక్టర్ చౌక్ లో గల ఆర్ఎస్ గార్డెన్ లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణులు, విన్నర్స్ పబ్లికేషన్ అధినేత డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన సరైన ప్రణాళిక, సన్నద్ధత, అధ్యయన విధానాలపై మార్గదర్శనం చేయనున్నారు. అలాగే రాష్ట్ర స్థాయి అధ్యాపకులు అల్లం సాయికృష్ణ భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్రం -- సాంకేతిక అంశాలపై, రమణ గౌడ్ గౌడిసెల సాధారణ విజ్ఞానం, సమకాలీన అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించనున్నారు. పోలీస్, గ్రూప్స్, ఉపాధ్యాయ



నియామకాలు, సిబ్బంది ఎంపిక, బ్యాంకులు, రైల్వేలు, అగ్నివీర్ తదితర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ సంచాలకులు జె. రాష్ట్రపాల్ మరియు అకాడమీ చైర్మన్ రాథోడ్ ప్రణీత్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ..

చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రభుత్వం అందజేస్తున్న ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులు, స్థానిక నేతలతో కలిసి విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపగారి ఆశీర్వాదం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ సుమిత్ర, ముడిమ్యాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డు సభ్యులు కావలి జ్యోతి, కుమ్మరి గోపాల్, గ్రామస్తులు పట్లోళ్ల



నాగిరెడ్డి, గోటూరి విజయ్‌కుమార్ గౌడ్, పల్లె అశోక్, బూర్ల అంజన్‌కుమార్, శ్రీశైలం, కుమార్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు మోర లక్ష్మణ్, నర్సింహులు, మహిళా సంఘాల ప్రతినిధులు మంజుల, మహేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త కమల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచిన మహనీయుడు ఆచార్య జయశంకర్

### - జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 6, ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆచార్య జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఉద్యమానికి మార్గదర్శకుడిగా, సలహాదారుడిగా విశేష సేవలు అందించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచి రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలపై నిరంతరం పోరాటం చేసి తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన నిలిచారని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ ముఖ్య పాత్ర పోషించి, అధ్యాపకుడిగా అనేక మంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ వృత్తిపట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, తెలంగాణ పట్ల అంకితభావాన్ని పెంపొందించారని కలెక్టర్ అన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
చదువు ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే శక్తి కలిగిన సాధనమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు . అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పాఠశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్య అనేది కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించే సాధనంగా ఉండాలని పేర్కొన్నారు. పిల్లలు తమ ఆశయాలను సాకారం చేసుకునేలా వారిని ప్రోత్సహించాలని, ప్రతి చిన్నారి విద్యాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం
బీసీ ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో చైతన్యపరిచి, రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కేశురాం, వెనుకబడిన సంఘాల నాయకులు మల్లేష్ యాదవ్, కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, జిల్లా సంక్షేమ అధికారి శాంతిశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలే సంపూర్ణ ఆహారం

-కుత్బుల్లాపూర్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ
- శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం వంటి సామాజిక వేడుకల నిర్వహణ
-ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే... ఏడో నెల నుంచి అదనపు ఆహారం
- తల్లిపాల ప్రాధాన్యాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలని అధికారుల పిలుపు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని మహిళా ప్రాంగణం, కుకట్‌పల్లిలో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, ఏడు నెలల చిన్నారులకు అన్నప్రాసన, మూడేళ్ల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించి భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలను ప్రతిబింబించే సామాజిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత, వాటి వల్ల తల్లి, శిశువుకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై వైద్య, ఐసీడీఎస్ అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలపై సమాజంలో మరింత అవగాహన కల్పించడం ఆరోగ్య, ఐసీడీఎస్ సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టిన వెంటనే ముర్రుపాలు (కోలస్ట్రం) తప్పనిసరిగా ఇవ్వాలని, అవే శిశువుకు తొలి రక్షణ కవచమని చెప్పారు. తల్లిపాల వల్ల శిశువులో వ్యాధి నిరోధక శక్తి, మేధాశక్తి పెరగడంతో పాటు తల్లి--బిడ్డల మధ్య ఆత్మీయ బంధం మరింత బలపడుతుందని వివరించారు. ఆరు నెలల అనంతరం ఏడో నెల నుంచి మాత్రమే అదనపు ఆహారం ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, కుకట్‌పల్లి డీఎం, కుత్బుల్లాపూర్ సీడీపీఓ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించేలా సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులు పిలుపునిచ్చారు.





# జేఎన్టీయూహెచ్ సుల్తాన్పూర్ కాలేజీలో ముగిసిన 'డ్రోన్ ఎక్స్ప్లోర్' వర్క్‌షాప్

చౌటకూర్ ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండలం పరిధిలోని సుల్తాన్పూర్ జేఎన్టీయూహెచ్ సుల్తాన్పూర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఐఐసీ , జేటీబీఐ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల 'డ్రోన్ ఎక్స్ప్లోర్' ప్రాక్టికల్ వర్క్‌షాప్ ఆగస్టు 5, 6 తేదీల్లో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వ్యవసాయం, రక్షణ, వైద్యం, లాజిస్టిక్స్ వంటి పలు రంగాల్లో డ్రోన్ సాంకేతికత ప్రాధాన్యత పెరుగుతోందని, విద్యార్థులు ఈ నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్తు అవకాశాలను అందుకోవాలని ప్రిన్సిపాల్, ఇతర ప్రతినిధులు సూచించారు.వర్క్‌షాప్లో భాగంగా నిపుణులు డ్రోన్ ప్రాథమిక అంశాలు, యాంటీ డ్రోన్ సిస్టమ్స్, ఆటోనమస్ నావిగేషన్ మరియు సెన్సార్ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సిమ్యులేషన్ సాఫ్ట్వేర్ ద్వారా ఫ్లైట్ కంట్రోల్ నేర్చుకోవడమే కాకుండా, ప్రత్యక్షంగా డ్రోన్లను నడుపుతూ ప్రాక్టికల్ శిక్షణ పొందారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారికి ఈ-సర్టిఫికెట్లు అందజేశారు.

# జయశంకర్ ఆశయ సాధనతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

-మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు
-జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి నివాళి
-జయశంకర్ ఆశయాలను ప్రతి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంత బలాన్ని అందించిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధి నిర్వహణలో ముందుకు సాగాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమాజం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన నిర్దేశించిన విలువలు, ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడు ఆయనను ఆదర్శంగా తీసుకుని నిబద్ధతతో పనిచేస్తే అదే ప్రొఫెసర్ జయశంకర్‌కు అందించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం

## - జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 07: తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన సిద్ధాంతకర్త, మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలను స్మరించుకుంటూ జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. జగద్గిరిగుట్ట అవుట్‌పోస్ట్ సమీపంలోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి సంఘం ప్రతినిధులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ" నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది. తెలంగాణ ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, ఉద్యమానికి అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వాన్ని వక్తలు కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట విశ్వకర్మ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ప్రభు చారి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ చారి, కార్యదర్శి శ్రీనివాస్ చారి, కోశాధికారి లక్ష్మోజు శివ చారి, ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, ప్రధాన సలహాదారు సాయికుమార్ చారి, కార్యవర్గ సభ్యులు చంద్ర చారి, రాఘవేంద్ర చారి, శివకుమార్ చారి, శశికాంత్ చారి, రాంబాబు చారి తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.



# వానల్పాడ్ ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

## శిశు ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేష్ఠం

భైంసా :ఆగస్టు 06:విజన్ ఆంధ్ర :భైంసా మండలం వానల్పాడ్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. భైంసా మండలం వానల్పాడ్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. తల్లిపాల ఆవశ్యకత ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి వినోద్ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతం వంటివని, ప్రతి తల్లి తప్పనిసరిగా తమ పిల్లలకు తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాల ద్వారా శిశువులకు రోగనిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిరెడ్డి, అంగన్వాడీ టీచర్ సునీత, గ్రామ పంచాయతీ సెక్రటరీ గాయత్రి, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాల వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 07: ఆషాఢ బోనాల మహోత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పలు దేవాలయ కమిటీల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ ఎల్లమ్మ తల్లి, శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవార్ల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి బోనాల పండుగ శోభను తిలకించిన ఆయన, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పండుగ సూర్యతో పాటు పార్టీ కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## రోడ్డుపై గుంపులుగా వీధి కుక్కలు గుంపులు..

**- భయాందోళనలో ప్రజలు**

చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డు ప్రధాన రోడ్డుపై వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. రాత్రి వేళల్లో కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్డుపై సంచరిస్తూ వాహనాలకు అకస్మాత్తుగా అడ్డుగా వస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే ఉద్యోగులు, అత్యవసర పనులపై ప్రయాణించే వారు భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు తప్పిన ఘటనలు చోటుచేసుకున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## లింగాపూర్ లో ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు

### నవజాత శిశువులకు తల్లి పాలు అమృతం

### తల్లి పాలు రోగనిరోధక శక్తిని పెరుగుతుంది

లింగాపూర్ ఆగస్టు 6(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.లింగాపూర్ గ్రామ సర్పంచ్,జాదవ్ రాజశేఖర్,వైద్య అధికారి అనిత మాట్లాడుతు తల్లి పాలు శిశువుకు అమృతం లాంటిది పుట్టిన వెంటనే ముర్రుపాలు పాటించడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.పుట్టిన మొదటి ఆరు నెల్లల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఇవి శిశువు కు సంపూర్ణ శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పాదంతో పాటు తల్లి ఆరోగ్యానికి కూడ చాలా మంచిదన్నారు.అనంతరం గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన పోషక ఆహార పదార్థాలపై కార్యక్రమాలు చేపటారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్,(డి హెచ్ వో ),వైద్య అధికారులు అంగన్వాడీ టీచర్లు ఆయలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రొ. జయశంకర్ జయంతి

ముధోల్:06ఆగస్టు:విజన్ ఆంధ్ర. ముధోల్ మండల కేంద్రంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా. ఆకుల దినేష్, డా. రాహుల్ విశ్వకర్మ లు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దీంతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి జయశంకర్ చేసిన విశిష్ట సేవలను విస్మరించుకున్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణ విద్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

బాసర:ఆగస్టు 06:విజన్ ఆంధ్ర : బాసర మండల కేంద్రంలోని నాగభూషణ విద్యాలయంలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త, విద్యావేత్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్ జయంతిని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా, తొలి మలిదశ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయ శంకర్ సార్ అని కొనియాడారు. ఇందులో వైస్ ప్రిన్సిపల్ సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తరగతి గదిలో పాము కాటు

# మూడో తరగతి విద్యార్థి మృతి

**- నారాయణపేట జిల్లా ఎక్సాన్‌పూర్‌లో ఘటన..**

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి..**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర) ఆగస్టు 06: నారాయణపేట జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వ పాఠశాల తరగతి గదిలో పాము కాటు వేయడంతో మూడో తరగతి విద్యార్థి మృతి చెందాడు.

జిల్లాలోని ఎక్సాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఈ ఘటన జరిగింది. మూడో తరగతి చదువుతున్న రంజిత్ (8) తరగతి గదిలో కూర్చొని ఉండగా పాము కాటు వేసింది. వెంటనే ఉపాధ్యాయులు, స్థానికులు అప్రమత్తమై బాలుడిని చికిత్స నిమిత్తం నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు.

అక్కడ వైద్యులు చికిత్స అందిస్తుండగానే రంజిత్ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.

పాఠశాల వద్ద ఆందోళన

ఘటన తెలియగానే ఎక్సాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాల గేటు వద్ద విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పాఠశాలల్లో పాములు, ఇతర ప్రమాదకర జంతువుల బెడదను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో భద్రతా చర్యలు పెంచాలని డిమాండ్ చేశారు.

సమాచారం అందుకున్న పోలీసులు, విద్యాశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ఈ ఘటనతో పాఠశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది.

# " జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగిద్దాం"

కొత్తకోట .ఆగస్టు 06(విజన్ ఆంధ్ర): కొత్తకోట: తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానం, హక్కుల కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, విద్యావేత్తగా, మార్గదర్శిగా ఆయన అందించిన సేవలు తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయంగా, చారిత్రకంగా, సామాజికంగా విశ్లేషించి ప్రజల్లో చైతన్యం కల్పించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్.

నేటి తరాలు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి. ఆయన చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళు లు అర్పిస్తూ, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉ ండాలని పిలుపునిస్తున్నాము.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎద్దుల నాగేష్ మాజీ వార్డు సభ్యులు

**ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన.**

**గౌనికాడి రాములు యాదవ్**

**బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్**



వెంకటన్న గౌడ్ కొత్త గంగాధర్ ముదిరాజ్ విజయ్ కుమార్ శివ శంకర్ హోటల్ కురుమూర్తి మహేష్ వికాస్ సతీష్ ఉషన్న విజయ్ కుమార్ రామచంద్రయ్య ముదిరాజ్ విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు విశ్వ మోహన్ రమేష్ చారీ వెంకటేష్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ రోడ్ నెట్వర్క్ ను ఒకే సిస్టమ్ లో తీసుకు రావాలి

**ఎంసి ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో హెచ్ఎం డి ఏ / హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎ=ణజూ) అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష.**

హైదరాబాద్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : ఎంసి ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో హెచ్ఎం డి ఏ / హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (HRDCL) అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. హాజరైన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (మున్సిపల్ పరిపాలన ఓ పట్టణాభివృద్ధి) జయేష్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మణిక్ రాజ్, HMDA కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,ఇతర ఉ న్నతాధికారులు అన్నీ రోడ్ నెట్వర్క్ ను ఒకే సిస్టమ్ లో తీసుకు రావాలని పేర్కొన్నారు. రోడ్డు లకు సంబంధించిన అన్ని విషయాల్ని ఈ సిస్టమ్ లోకి తీసుకోవాలి.. భూసేకరణ,రుణాలు,రోడ్ల నిర్వహణ తో అన్ని అంశాలు ఈ సిస్టం లోకి తీసుకురావాలి.. ఔటర్ రింగ్ రోడ్డు,రీజినల్ రింగ్ రోడ్డు లు,నగరం లోని ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ లు,ఇతర రోడ్లు ఈ వ్యవస్థ పరిధి లోకి రావాలి..

ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ సరిగా లేదు..

ఔటర్ రింగ్ రోడ్డు పైన ఎక్కడిక్కడ వాహనాలను నిలపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి..

ఔటర్ రింగ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం గా ఉన్నాడు..

ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చెయ్యాలి..

టీడీఆర్ పైన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి..

ప్రభుత్వం సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ చేయాలి..

టీడీఆర్ ప్రక్రియ ను మొత్తం ఆన్లైన్ చెయ్యాలి..

టీడీఆర్ లో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా వ్యవస్థ ను రూపొందించాలి..

రేడియల్ రోడ్డు ల నిర్మాణం వేగవంతం చేయాలి..

కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు రేడియల్ రోడ్ 1 ను డిసెంబర్ 9 లోగా పూర్తి చేయాలి..

రేడియల్ రోడ్ల నిర్మాణం లో అడ్డంకులను వీలైనంత త్వరగా పరిష్కరించాలి.. రోడ్డు నిర్మాణం నాణ్యత లో రాజీ లేదు..

భవిష్యత్ లో ఇబ్బంది రాకుండా రోడ్డు నిర్మాణం లో వాడే మట్టి పైన జాగ్రత లు తీసుకోవాలి.. రోడ్ లకు ఇరువైపులా పచ్చదనం ఉ ండేలా చూసుకోవాలి.. బద్వేల్ ఇంటర్చేంజ్ ట్రంపెట్ అత్యంత కీలకం.. ఎలివేటెడ్ కారిడార్స్ 1,11 పనులు వేగవంతం చేయాలి..

ఎలివేటెడ్ కారిడార్ 111 బంజారా హిల్స్ నుంచి శిల్పా లేఅవుట్ రోడ్ పనులను త్వరగా మొదలు పెట్టాలి.. హైదరాబాద్ నగర భవిష్యత్ రోడ్ల అభివృద్ధి పైనే ఆధారపడి ఉంది.. భూ సేకరణ వేగవంతం చేయాలి.. అధికారులు అలసత్వం చూపించొద్దు..

రోడ్ల ప్లానింగ్,నిర్మాణం లో ట్రాఫిక్ విభాగాన్ని ఇన్వాల్ చేయాలి..

ల్యాండ్ పూలింగ్ లో మధ్యవర్తుల జోక్యాన్ని సహించవద్దు..




## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

పెబ్బేరు ఆగస్టు 6 (విజన్ న్యూస్) : తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన తెలంగాణ కు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ కోసం కృషి చేసిన వ్యక్తి అని ఆయన తెలంగాణ జాతిపిత అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జమ్మలమ్మ తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి,శివ, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో మొదలైన విప్లవ శకం నియంతల ఆటలు ఇక సాగవు

**- జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**

పెద్దకొత్తపల్లి ఆగస్టు 6 : (విజన్ ఆంధ్ర) : సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో పెద్దకొత్తపల్లి మండలంలో గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ పాదయాత్ర కొనసాగుతుందని, ఊరురా తిరుగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన తీరును వివరిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా దేశ సంపాదన దోచుకుని ఎంతమంది కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టా విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ సంస్థలను కాపాడాలని రాజ్యాంగాన్ని లౌకిక విధానాన్ని రక్షించాలని ఈ సందర్భంగా వాళు తెలియజేశారు. ఈ పాదయాత్రలు గురువారం రోజు ప్రారంభమై ఆగస్టు 14 కొల్లాపూర్ పట్టణంలో ముగుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, ఇందిరమ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుమ్మల శివుడు, బిజ్జ శ్రీనివాసులు, బండి లక్ష్మీపతి, కురుమయ్య, కిరణ్ కుమార్ పెద్దపతపల్లి మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల నాయకులు సాయిలు,లక్ష్మణ స్వామి, బండి కృష్ణయ్య, రాధాకృష్ణ, చిన్నయ్య, మద్దిలేటి, కుమార్, వివిధ గ్రామాల శాఖా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

### - మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు

అయిజ ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, సమాజంలో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రజాక్, డా.కృష్ణ, ఏ. శివ, కో-ఆప్షన్ సభ్యులు మౌలా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేస్త్రి శ్రీను, యువజన నాయకులు అశ్వ పెద్దయ్య, పూజారి అశోక్, వాల్మీకి నాగరాజ్ , నరేష్, భాష, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ కి ఘన నివాళులర్పించారు.

# జైల్ బరో జయప్రదం చేయండి- సిఐటియు

## మండల కార్యదర్శి బాలగౌడ్.

వీపనగండ్ల ఆగస్టు 6 విజన్ ఆంధ్ర. వీపనగండ్ల. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో. ఈనెల 10న నిర్వహించే జైల్ పరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బాల గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం. రైతు సంఘం ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించడం జరుగుతుందని నాయకులు పిలుపునిచ్చారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ నరసింహ కార్యాలయంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు రైతంగం జిల్లా నాయకులు దేవేందర్ వేసా కార్మిక సంఘం మండల అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఒకటి నుంచి దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటలు పని దినాలు తీసుకురావడం కార్మికులకు తీరని నష్టం చేసే విధంగా ఉన్నాయని వెంటనే నాలుగు లేబర్ కోర్సు రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు దేశంలో నిరుద్యోగులకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసి విపి రాంజీ పేరుతో ఉపాధి హామీని మీరు కార్చే విధంగా రాష్ట్ర వాటా 40 శాతం కేంద్ర మాటా 60% జమ చేస్తామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందాలి గత ప్రభుత్వం 9% నుంచి నిధులు ఇచ్చే వారిని వెంటనే విపి రాజీ



చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు రైతు కూలీలకు ఎన్ఎస్పీ చట్టాన్ని అమలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని భారతదేశంగానికి స్వాతంత్ర రాకముందు ఆగస్టు 6న క్విట్ ఇండియా ఉద్యమాన్ని రగిలించి భారత దేశ ప్రజలను ఐక్యం చేసి బ్రిటీష్ వాళ్ళను దేశం నుంచి తరిమేశారని కానీ మోడీ ప్రభుత్వం కార్పోరేటర్లకు కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థలను భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపాన్ని ధ్వంసం చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు ఇతర దేశాలకు నౌకగా అమ్మేయడం జరుగుతుందని వారు విమర్శించారు ప్రభుత్వాలు విధానంలో ఖండించాలని కార్మికులకు పిలుపునిచ్చారు ప్రజల యొక్క మౌలిక హక్కులను కాపాడాలని కార్మిక వర్గాన్ని నిలబెట్టాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు జక్కుల ఆశన్న తిరుపతయ్య ఖాజా హుస్సేన్ సీహెచ్ వెంకటయ్య నక్క ఈశ్వర్ కావలి శీను తదితరులు పాల్గొన్నారు

# గంజాయి కొనుగోలు చేస్తున్న వ్యక్తులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు..

కొత్తకోట. ఆగస్టు 06(విజన్ ఆంధ్ర): కొత్తకోట .పోలీస్ స్టేషన్ పరిధిలోని కానాయపల్లి గ్రామ శివారులో భీమా ఫేజ్-II కాలువ సమీపంలో విశ్వసనీయ సమాచారంపై కొత్తకోట ఎస్సై వీ విక్రం, పోలీసు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించా రూ ఈ దాడిలో గంజాయి విక్రయిస్తున్న బంగారు భరత్ కుమార్, వయస్సు: 39 సం, తీ/శీ వనపర్తి పట్టణం మరియు గంజాయి కొనుగోలు చేస్తున్న 1) జనుంపల్లి పవన్, వయస్సు: 25 సం, తీ/శీ కానాయపల్లి మరియు 2) ఇనుపునూరి గణేష్, వయస్సు: 25 సం తీ/శీ కానాయపల్లి గ్రామం గల వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7 గ్రాముల గంజాయి (విలువ సుమారు రూ. 1,500/-), 2 ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు మరియు 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినారు గంజాయి విక్రయం, రవాణా లేదా వినియోగం వంటి చట్టవిరుద్ధ



కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఇకపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి విక్రయం లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే కొత్తకోట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నంబర్ 8712670621 లేదా డయల్-112 కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ, సాక్స్ పంపిణీ

ఆగస్టు 6( విజన్ ఆంధ్ర) : మాగనూర్ మండలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమంలో భాగంగామాగనూర్ మండల ప్రాథమిక పాఠశాల కేంద్రం దగ్గర ఉచిత స్కూల్ డ్రెస్, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గణేష్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్కూల్ డ్రెస్, షూ పంపిణీ వల్ల విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సర్పంచ్ తనయుడు దండు సత్తప్ప, ఉప సర్పంచ్ పెద్దింటి రాజు,ఆనంద్ గౌడ్,వాకిటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు వ్యాధి నిరోధక వ్యాక్సిన్



పెబ్బేరు ఆగస్టు6( విజన్ ఆంధ్ర ) : ప్రస్తుత సీజన్లో గొర్రెల్లో సోకే నీలి నాలుక వ్యాధి (బ్లూటంగ్) వల్ల కాపర్లకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై నివారణ చర్యలు చేపడితే గొర్రెలను ప్రాణనష్టం నుంచి కాపాడుకోవచ్చని పెబ్బేరు మండలం రంగాపురం ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ సూచించారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో గొర్రెలు, మేకలకు బ్లూ టంగ్ వ్యాక్సినేషన్ చేసి మాట్లాడారు. పారుడు వ్యాధి ఓ వైరస్ వల్ల వస్తుందని, ఈ వ్యాధి రావడంతో జీవాల్లో జీర్ణ, శ్వాస, నాడీ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. వంద శాతం సబ్సిడీతో రైతులకు ఉచితంగా ఈ టీకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు దాది శేఖర్, ఉపాధ్యక్షులు ఆటో బీసుపల్లి,వార్డు సభ్యులు రవీందర్ సాగర్, దాది మన్యం,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి బాలస్వామి, ఎస్సీ సెల్ మండల నాయకులు దారపోగు వెంకటేష్, చిన్న కిష్టన్న,పింజరి సర్వర్, మండ్ల నరేష్,పెండెం రాముడు, బొంగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీలతో నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్




కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఎల్ఓసీ పత్రాలను బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గురువారం చింతల్‌లోని బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో బి ఆర్ ఎస్ నాయకులచే లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ సదుపాయాన్ని వినియోగించుకుని ఆర్థిక భారం లేకుండా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. ఈ విడతలో జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, మల్లంపేట్ ప్రాంతాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.11.95 లక్షల విలువైన ఎల్ఓసీలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, దేవరకొండ శ్రీనివాస్, వేణు యాదవ్, సత్తిరెడ్డి, మల్లేష్ గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ గోనెలహరి..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) :ఆర్మూర్ మున్సిపల్ కేంద్రంలోని వన మహోత్సవంలో భాగంగా ఒకటో వార్డులో మొక్కల నాటడం మరియు పంపిణీ చేయడం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది పచ్చదనాన్ని పెంపొందించడానికి పర్యావరణాన్ని రక్షించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనెలహరి రఘు గారు తెలిపా రు మొక్కలు నాటి వాటి సంరక్షించేలా ప్రజల అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ...

# ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు.

పరిగి, ఆగస్టు06(విజన్ ఆంధ్ర ): తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయాలని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్ గారికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు, పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, ఉపసర్పంచ్ టి. మహిపాల్, పరిగి పిఏసిఎస్ డైరెక్టర్ బోయిని జగదీశ్, వార్డు సభ్యులు బోయిని శ్రీనివాస్, బ్యాగరి యాదయ్య, కె. సుబ్బు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐజ పట్టణంలో మహనీయులను ఘనంగా నివాళులు

## -అర్పించిన అయిజ ప్రజాసంఘాల నాయకులు

ఐజ: విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 06: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి ప్రజాయుద్ధనౌక గద్దర్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఐజ మండల ప్రజా సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు గారి అధ్యక్షతన మహనీయుల విగ్రహానికి, అలాగే చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి గురించి వక్తలు మాట్లాడుతూ, జయశంకర్ గారి తెలంగాణ తొలి దేశ పోరాటం నుంచి మెద దేశ పోరాటం వరకు ఆయన చేసిన పోరాటాల గురించి, ఆయన ఆలోచన విధానాన్ని ఆశయాలను మన వారసత్వానికి పంచాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రజా యుద్ధం నౌక గద్దర్ గారి ఆటపాటలను తెలంగాణ పోరాటంలో ఆయన పాత్రను యువకులు ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలు అక్రమాలను ఎదిరించాల్సిన అవసరం ఉంది తమ సమాజం కొరకు పాటుపడాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ , ఎంఈఓ రాములు , నాగరదొడ్డి వెంకట రాములు, విజయభాస్కర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మధు కుమార్, అంజి బాబు, మిట్టదొడ్డి నరసింహులు, ఉప్పల దేవన్న, మొరుగు వీరేశ్, అశ్వ మారెప్ప, అశ్వ పెద్దయ్య, బహుజన రాజ్యసమితి నాయకులు,వినోద్ , ఐజ మండలంలోని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

-చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఏఎంసీ సి. హెచ్. వేణు
- తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సేవలు చిరస్మరణీయం
-విద్యారంగానికి అందించిన విశిష్ట సేవలను స్మరించిన అధికారులు
- కొంపల్లి సర్కిల్ అధికారుల సమక్షంలో నిర్వహించిన జయంతి కార్యక్రమం



కొంపల్లి, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు గురువారం కొంపల్లి సర్కిల్--56 కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీ సి. హెచ్. వేణు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ జీవితాంతం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన అందించిన సేవలు, సమాజాభివృద్ధి కోసం చేసిన త్యాగాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ శ్రీ అల్లం రవికుమార్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కొంపల్లి సర్కిల్‌కు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని అధికారులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ప్రజా విప్లవ గాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గద్దర్

అక్కన్నపేట, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : ప్రజా విప్లవ గాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గద్దర్ (గుమ్మడి విట్టల్ రావు) వర్ధంతి సందర్భంగా రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023 ఆగస్టు 6న కన్నుమూసిన గద్దర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంకితం చేశారని పేర్కొన్నారు. ఆయన పాటలు కోట్లాది మంది ప్రజల్లో చైతన్యం, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తిని నింపాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, తన గానం, రచనలు, ప్రజా ఉద్యమాల ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపించారని కొనియాడారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా, పేద ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

గద్దర్ ఆశయాలను కొనసాగించడం, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# ఉచిత కంటి పరీక్ష , కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఐజ పట్టణ ప్రజలు వినియోగించుకోవాలి

మాస్టర్ షేక్షావలి ఆచారి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి

ఐజ: విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 06 : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో కందుకూరి రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి ఏనుగొండ ,మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష ,కంటి ఆపరేషన్ ఎంపిక శిబిరం నిర్వహించబడుతోంది.

ఈ ఉచిత కంటి పరీక్ష అవకాశాన్ని ఐజ మున్సిపాలిటీ ప్రజలందరూ వినియోగించుకోవాలని

పోస్టర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఆవిష్కరించారు. .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రతి ఒక్కరూ తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. పేదలు, వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తప్పకుండా వినియోగించుకోవాలి. అర్హులైన వారికి ఉచితంగా కంటి శుక్లాల (క్యాటరాక్ట్) ఆపరేషన్లు, ఐఓఎల్ లెన్స్ అమరిక వంటి సేవలు అందించడం ఎంతో అభినందనీయమైన విషయం" అని పేర్కొన్నారు.



శిబిరంలో అందించే సేవలు

ఉచిత కంటి పరీక్షలు నిపుణులైన వైద్యుల సేవలు ,అర్హులైన వారికి ఉచిత కంటి శుక్లాల (క్యాటరాక్ట్) ఆపరేషన్

ఐఓఎల్ లెన్స్ అమరిక అవసరమైన వారికి తదుపరి వైద్య సూచనలు చేయబడును. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి , మహబూబ్ పాషా , కౌన్సిలర్ సులోచనమ్మ , యుగంధర్ , తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య జయశంకర్ ఆశయాలు భావితరాలకు మార్గదర్శకం

### - చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్‌రెడ్డి

చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ సార్ అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం, చేసిన త్యాగాలు చిరస్మరణీయమైనవని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ సిద్ధాంతకర్తగా ఆచార్య జయశంకర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 'జోహార్ జయశంకర్ సార్, "తెలంగాణ అమరవీరులకు జోహార్' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్కనూర్ అంగన్వాడి 6వ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

భీమదేవరపల్లి, ఆగస్టు 6(విజన్ ఆంధ్ర) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంగన్వాడి 6వ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చిన్నారులకు తల్లిపాల వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలే బిడ్డకు ఉత్తమమైన ఆహారమని తెలిపారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెల పాటు చిన్నారులకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు ఇవ్వవద్దని సూచించారు.

తల్లులు పోషకాహార విలువలను తెలుసుకొని సమతుల్య ఆహారం తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్య రక్షణ కోసం వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించి గోరింటాకు వేడుకలు జరిపారు. చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, సీడీపీఓ స్వరూపరాణి, సూపర్వైజర్ పారిజాత, వార్డు సభ్యుడు సుంచు చంద్రమౌళి, నాయకుడు నరేందర్ గౌడ్, వైద్యశాఖ సూపర్వైజర్ రత్నప్రభ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, ఏఎన్ఎం కళ, అంగన్వాడి టీచర్లు రజిత, లలిత, శోభ, రాధిక, రాధ, సరోజన, రమాదేవి, నిర్మల, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు



# 30 ఏళ్ల పోరాట పథం.. 31వ వసంతంలోకి తుడుం దెబ్బ

### -ఏటూరునాగారంలో ఘనంగా తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మంగపేట /ఏటూరు నాగారం ఆగస్టు06 విజన్ ఆంధ్ర రిపోర్టర్ : ఏటూరునాగారం మండలంలోని తుడుం దెబ్బ జిల్లా కార్యాలయంలో తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఆదివాసి విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బాగట్ల శ్రీకాంత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు తుడుం దెబ్బ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1996 ఆగస్టు 6న తుడుం దెబ్బ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి ఆదివాసుల భూములు, ఉద్యోగాలు, రాజ్యాంగ హక్కులు, సంక్షేమం మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఆదివాసులకు ఎక్కడ అన్యాయం జరిగినా తుడుం దెబ్బ ముందుండి పోరాడి న్యాయం జరిగేలా కృషి చేస్తుందని అన్నారు. తుడుం దెబ్బ 30 ఏళ్ల పోరాట ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని 31వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 6న ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులస బాలకృష్ణ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, వావిలాల కిషోర్ కుమార్, తుడుం దెబ్బ కన్నాయిగూడ మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దర్ గళం తరతరాలకు స్ఫూర్తి

### -ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సందర్భంగా ఘన నివాళి

బెల్లంపల్లి, ఆగస్టు 6 విజన్ ఆంధ్ర : విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ప్రజా గాయకుడు, 'యుద్ధనౌక'గా పేరుగాంచిన గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా (కాంటా చౌరస్తా) వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు.

గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ విప్లవ నినాదాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,

గద్దర్ తన గంభీరమైన గళంతో తెలంగాణ ఉద్యమానికి అపూర్వమైన ఊపు తీసుకొచ్చారని అన్నారు. తన విప్లవ గీతాల ద్వారా అణగారిన వర్గాల సమస్యలను ప్రపంచానికి చాటిచెప్పారని, "పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా..." వంటి గీతాల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఉద్యమానికి కొత్త ఊపునిచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు కార్మికులు, రైతులు, దళితులు, గిరిజనులు, బడుగు--బలహీన వర్గాల హక్కుల కోసం గద్దర్ తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. ఆయన లేని లోటు సాంస్కృతిక ఉద్యమానికి తీరనిదని, ఆయన ఆశయాలు, సందేశాలు భావితరాలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. గద్దర్ చూపిన ప్రజాస్వామ్య, సామాజిక న్యాయ మార్గంలోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు నీరటి రాజన్న, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. మణిరామ్ సింగ్, గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు మేకల పోచమల్లు, టీయూసీఐ రాష్ట్ర నాయకుడు శంకర్, సింగరేణి గని కార్మిక సంఘం నాయకుడు అంబాల మహేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు డోలి సుకుమార్, గంగారాం తదితర ప్రజా, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# పోచంపల్లి అభివృద్ధికి రూ. 82 లక్షల సి.ఎం.సి. నిధులు

- **రోడ్లు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి శ్రీకారం**
- **కొలన్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభం**
- **సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణానికి నిధుల కేటాయింపు**
- **ప్రతి గ్రామం -- ప్రతి కాలనీ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం**
- **ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్లు, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి సి.ఎం.సి. నిధుల నుంచి రూ. 82 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. మంజూరైన నిధుల్లో సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి రూ. 20 లక్షలు, గాయత్రి ఇండస్ట్రీస్-66 నుంచి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 15 లక్షలు, మేడ్చల్ రోడ్డు నుంచి గాయత్రినగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 32 లక్షలు, భూగర్భ మురుగునీటి కాలువ (యూ.జీ.డి.) పనులకు రూ. 15 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. డివిజన్‌లోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, తిరుపతి రెడ్డి, సదానంద్, కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



గాదిగూడ,ఆగస్టు6(విజన్ ఆంధ్ర):మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొలమ గ్రామానికి చెందిన హనుమంతు నార్నూర్ నుండి తన గ్రామానికి ద్విచక్ర వాహనంతో వెళ్తుండగా దాబాకే సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ విషయాన్ని గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా చికిత్స కోసం గాదిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# సామాజిక చైతన్యాన్ని చాటిన సింగరేణి నాటకాలు

**- రెండు రోజుల ప్రదర్శనలకు ఘన ముగింపు.. ప్రేక్షకుల ప్రశంసలు**

బెల్లంపల్లి, ఆగస్టు 5 విజన్ ఆంధ్ర : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో బెల్లంపల్లి కళావేదికలో నిర్వహించిన రెండు రోజుల నాటక ప్రదర్శనలు ఘనంగా ముగిశాయి. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ (హైదరాబాద్) కళాకారులు ప్రదర్శించిన నాటకాలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తూనే విశేషంగా అలరించాయి.
మొదటి రోజు మంగళవారం ప్రదర్శించిన 'సంఘం శరణం గచ్ఛామి' నాటకం సమాజంలో నెలకొన్న వివిధ సామాజిక సమస్యలను, మానవ సంబంధాల విలువను చక్కగా ప్రతిబింబించింది. నాటకం ప్రారంభానికి ముందు మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాకారుల నటన, సంభాషణలు, వేదిక అలంకరణ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.
రెండో రోజు బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన 'సత్యశోధన' నాటకాన్ని ప్రదర్శించారు. సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక సంస్కరణల కోసం పూలే చేసిన కృషిని హృద్యంగా ఆవిష్కరించిన ఈ నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ నాటకోత్సవాలు బెల్లంపల్లి పట్టణ ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, విద్యార్థులకు సామాజిక చైతన్యాన్ని కలిగించడంతో పాటు వినోదాన్ని కూడా అందించాయని పలువురు అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా సింగరేణి అధికారులు కళారూపాల ద్వారా సమాజానికి ఉపయోగపడే సందేశాలను చేరవేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని ప్రేక్షకులు కోరారు.
మొదటి రోజు కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటస్వామి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ పీఓలు కార్తీక్, సత్యనారాయణ, కాసిపేట వెల్ఫేర్ ఆఫీసర్ జీష, శాంతిఖని వెల్ఫేర్ ఆఫీసర్ రవి, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. చివరి రోజు సీనియర్ పీఓలు కార్తీక్, సత్యనారాయణ, కాసిపేట వెల్ఫేర్ ఆఫీసర్ జీషతో పాటు విద్యార్థులు, సింగరేణి ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై నాటక ప్రదర్శనలను వీక్షించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికీ ఆదర్శం

**- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికి ఆచరణీయమని, ఎంతో స్ఫూర్తి దాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.
గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు జ్యోతి ప్రజ్వలన గావించి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఉద్యోగి, పౌరుడు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం

భీమదేవరపల్లి, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరి గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వైద్య నిపుణులు మాట్లాడుతూ పుట్టిన వెంటనే మొదటి గంటలో ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు తొలి టీకా వంటివని తెలిపారు. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ కాలంలో తేనె, నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు.
తల్లిపాలు తాగే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉండి, వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు. అలాగే రెండు సంవత్సరాల వయస్సు వరకు పరిపూరక ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వల్ల డయేరియా, న్యుమోనియా వంటి వ్యాధుల సమయంలో కూడా శిశువుకు రక్షణ లభించి, డీహైడ్రేషన్ బారిన పడకుండా సహాయపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, రత్నగిరి గ్రామ సర్పంచ్ తిరుమల, సూపర్వైజర్ వాణి, ఏఎన్ఎం రఫత్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## కృష్ణానగర్ లో భక్తిశ్రద్ధలతో పద్మశాలీల బోనాల పండుగ

సదాశివపేట: విజన్ ఆంధ్ర: పట్టణంలోని కృష్ణనగర్ పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఆషాడం మాస బోనాలు వైభవంగా నిర్వహించారు. బోనాలను కృష్ణ నగర్ కాలనీలోని ప్రతి పద్మశాలి ఇంటి నుంచి ఒక్కో బోనం తీశారు.మహిళలు, యువతులు బోనమెత్తి పురవీధుల గుండా పోచమ్మ,దుర్గమ్మ దేవాలయాల వద్దకు వెళ్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం,నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళ వాయిద్యాలతో చిన్న పిల్లలందరూ నృత్యాలు చేస్తూ బోనమెత్తి ఊరేగింపుతో బయలుదేరి ఘనంగా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం అధ్యక్షులు ఎర్వ సాయిలు, కార్యదర్శి వొగ్గు గణేష్, కుల పెద్దలు సురేందర్ రుద్ర లక్ష్మణ్ ,వెంకటేశం ,రాజు ,నర్సింలు, కనకరాజు,వెంకటేశం పాల్గొన్నారు.



# చింతగూడ గ్రామంలో సర్ ప్రక్రియ విజయవంతం



జన్నారం, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : చింతగూడ గ్రామంలో సర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (సర్) ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ సూతరి సుమలత వినయ్ తెలిపారు. గురువారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో బిఎల్ఓ, బిఎ ల్ఏ లతో సమావేశం నిర్వహించి ఫైనల్ ఓటర్ జా బితాను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఓటర్ జాబితాలో మా ర్పులు చేర్పులు గాని ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే ఈ నెల 10వ తేదీ లోపు పూర్తి చేసుకోగలర ని తెలిపారు. అనంతరం సర్వేను విజయవంతం గా పూర్తి చేసినందుకు సూపర్వైజర్ సంతోషి తోపా టు బిఎల్ ఓలను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజన్న, మాజీ వైస్ ఎంపి పి సూతరి వినయ్, అరె శిరీష్, చిర్నేని సురేష్, మేక ల మాణిక్యం, కొండుకురు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పంతుల తండా ప్రాథమిక పాఠశాలలో యూనిఫాంలు పంపిణీ చేయకపోవడంపై బీజేపీ ఆందోళన

అక్కన్నపేట, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) అక్కన్నపేట మండలం పంతుల తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)ను బీజేపీ మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ నాయకులు గురువారం సందర్శించారు.
ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు పంపిణీ చేయకపోవడంపై బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఇటువంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు అందించలేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన ప్రభుత్వం కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న యూనిఫాంలను వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సునావత్ మోహన్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కరుణాకంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, మండల కార్యదర్శి లావుడ్య రైనా నాయక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మాలోత్ రాజు నాయక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గంగుల కుమార్, వడ్లూరి తేజ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.జయశంకర్ సార్ ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరగాలి.

**--వారి ఆశయాలు విస్మరిస్తే ఉద్యమం తప్పదు..**

**-- జయంతి వేడుకల్లో తాండూరు జనసమితి ఇంచార్జ్ సొంబురు సోమశేఖర్.**

తాండూరు ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరగాలని వారి ఆశయాలను విస్మరిస్తే ఉద్యమం తప్పదని తాండూరు తెలంగాణ జన సమితి ఇన్చార్జి సోమశేఖర్ అన్నారు. ప్రొ. జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా గురువారం ఇందిరా చౌక్ లోని జయశంకర్ సార్ విగ్రహం వద్ద తెలంగాణ జన సమితి, ప్రజాసంఘాలు,విద్యావంతుల వేదిక, ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఇంచార్జ్ సొంబురు సోమశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితం త్యాగం చేసిన వ్యక్తి ప్రొ. జయశంకర్ సార్ అని, గత ప్రభుత్వం ఆయనను విస్మరించింది, ఇప్పటి ప్రభుత్వం ఆయన జయంతి అధికారికంగా నిర్వహిస్తున్నా, కానీ ఆయన జీవిత చరిత్ర,ఆలోచన విధానం నేటి తరం యువకులకు, విద్యార్థులకు చేరేవిధంగా జయంతి నాడు కార్యక్రమాలు నిర్వహించాలి అని ఆయన అన్నారు, జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా పాలన జరగాలని, ప్రభుత్వం ఉద్యమకారులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారిని విస్మరిస్తే మరో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.
కార్యక్రమంలో కళాకారుడు బలరాం పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పర్యాద రామకృష్ణ, విజయ్ కుమార్, మునిసిపాల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాములు, జనసమితి నాయకులు గౌరీ, సందీప్, విద్యావంతుల వేదిక నాయకులు చెనిమిళ్ల విజయ్ కుమార్ జీలకర్ర రవీందర్, అధ్యాపకులు రవీందర్ రెడ్డి, రాజశేఖర్,గాయకుడు బలరాం , ఉద్యమ నాయకులు ఫిరోజ్ ఖాన్, వెంకట్ , ఆర్టీసీ కార్మిక నాయకుడు యాలిశెట్టి వీరప్ప మునిసిపాల్ జవాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ..

**- కౌన్సిలర్ బండారి ప్రవంతి**

**- హనుమాన్‌బస్తీ అంగన్‌వాడిలో తల్లిపాల వారోత్సవాలు**

బెల్లంపల్లి, ఆగస్టు 6 విజన్ ఆంధ్ర ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్‌బస్తీ--1 అంగన్‌వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 31వ వార్డు కౌన్సిలర్ బండారి ప్రవంతి, లయన్స్ క్లబ్ సభ్యులు హాజరై గర్భిణీలు, బాలింతలకు బ్రెడ్, అరటిపండ్లు పంపిణీ చేశారు. 31వ వార్డు కౌన్సిలర్ బండారి ప్రవంతి మాట్లాడుతూ.. నవజాత శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని అన్నారు. ప్రతి తల్లి తొలి ఆరు నెలలు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని, తల్లిపాల ప్రాముఖ్యతపై కుటుంబ సభ్యులు కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ ప్రసన్న గుడ్లు పప్పులు బాలామృతం అందచేశారు అనంతరం మాట్లాడుతూ.. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలే బిడ్డకు తొలి టీకా అని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి--బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడటంతో పాటు తల్లుల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని వివరించారు. తల్లిపాల విశిష్టతను ప్రతి ఒక్కరూ గుర్తించి సమాజంలో విస్తృతంగా అవగాహన కల్పించాలని లయన్స్ క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలతో పాటు అంగన్‌వాడి టీచర్లు స్వరూప, రాజేశ్వరి, పద్మావతి, విజయలక్ష్మి, కనకతార, భారతి, ఉమాదేవి, సుజాత, ఆయా సునీత తదితరులు పాల్గొన్నారు.

# 'డ్రై డే' పాటించాలి: కమిషనర్ బి. యాదగిరి



చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే 'డ్రై డే' కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చేవెళ్ల పురపాలక సంఘం కమిషనర్ బి. యాదగిరి గురువారం ఓ ప్రకటన ద్వారా కోరారు. ఇళ్లు, కార్యాలయాలు, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కూలర్లు, పాత టైర్లు, పూల కుండీలు, ఖాళీ డబ్బాలు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. నీటి ట్యాంకులను మూతలతో భద్రపరచడంతో పాటు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తొలగించాలని తెలిపారు. దోమల లార్వా కనిపిస్తే వెంటనే పురపాలక సిబ్బందికి సమాచారం అందించాలని, జ్వరం తదితర లక్షణాలు ఉంటే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి కుటుంబం వారానికి రెండు రోజులు కనీసం పది నిమిషాలు కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను సమర్థంగా నివారించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

# ప్రొ. జయశంకర్ ఆశయాలే తెలంగాణ అభివృద్ధికి దిక్సూచి

**బౌరంపేట్‌లో జయశంకర్ సార్ విగ్రహావిష్కరణ**

**ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించిన బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిదని పిలుపు**



దుండిగల్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): ప్రజల ఆకాంక్షలే ఏ ఉద్యమానికైనా అసలైన బలమని, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ వార్డులో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, స్వీయ పాలన, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. జయశంకర్ చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జయశంకర్ సార్ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం సమాజం మొత్తంపై ఉన్న బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ విలువలను పరిరక్షిస్తూ ప్రజల ఆకాంక్షల సాధనకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాంబశివ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, వేముల శ్రీనివాస్, ధర్మారెడ్డి, బాల్ రెడ్డి, సాయిరెడ్డి సురేందర్ రెడ్డి, టి.ఎస్. రెడ్డి, నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాల సందడిలో కూకట్‌పల్లి దేవాలయాలు

**ఆషాఢ బోనాల సందడిలో కూకట్‌పల్లి దేవాలయాలు:**

**అమ్మవార్ల ఆశీస్సులు పొందిన బండి రమేష్,**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అమ్మవారి దేవాలయాలు బోనాల ఉత్సవాలతో భక్తుల రద్దీతో కళకళలాడుతున్నాయి. ఈ సందర్భంగా దేవాలయ కమిటీల ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ గారు మూసాపేటలోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయం, ఎల్లమ్మ ఆలయం, ముత్యాలమ్మ ఆలయం, బంగారు మైసమ్మ ఆలయం, పోచమ్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి కటాక్షంతో రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, మూసాపేట అధ్యక్షులు తూము సంతోష్, మల్లేష్ యాదవ్, సప్పిడి భాస్కర్, తోట రాజు, బాలరాజు, జోజమ్మ, దేవాలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి



జన్నారం, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, ఉ ద్యమానికి మేధోబలాన్ని అందించిన మహనీయు డు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పుర స్కరించుకుని గురువారం రోజున జన్నారం మండ ల కేంద్రంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం ఆధ్వ ర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయ శంకర్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించా రు.అనంతరం అఖిల భారత విశ్వకర్మ సంఘం జి ల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ ప్రొఫెసర్జ యశంకర్ చిన్ననాటి నుంచే తెలంగాణ ప్రాంతంపై జరుగుతున్న వివక్షను గమనించి ఆర్థిక శాస్త్రవేత్తగా, అధ్యాపకుడిగా, విశ్వవిద్యాలయ ఉప కులపతిగా సేవలందించిన ఆయన, తెలంగాణ ప్ర త్యేక రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయ ఆధారాలతో దేశా నికి చాటిచెప్పారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్ప డే వరకు తన కలం, గళం, ఆలోచనలతో ఉద్యమా నికి నిరంతరం దిశానిర్దేశం చేశారని ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యశోద గురువయ్య, మండల అధ్యక్షుడు వెయ్యికండ్ల రవి, ప్రధానకార్యదర్శి బం దోజు లక్ష్మీనర్సయ్య, కోశాధికారి అగ్రో నర్సయ్య, నాయకులు కట్ట వెంకటేష్, మందపెల్లి విరాచారి, అజయ్, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## 'బీఆర్ఎస్ నాయకులపై మాట్లాడే అర్హత లేదు'

**- జిల్లా నాయకుడు బడికెల శ్రవణ్**

మందమర్రి, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్ నాయకులపై మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి చెందిన పైడిమల్ల నర్సింగ్ కు లేదని బీఆర్ఎస్వి జిల్లా నాయకుడు బడికెల శ్రవణ్ స్పష్టం చేశారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక సూపర్ బజార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రవణ్ మాట్లాడారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,డాక్టర్ రాజా రమేష్ గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడిన మాటలను నర్సింగ్ విజ్ఞతకే వోదిలేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను గాలికి వోదిలేసిన మీరు మా నాయకులపై మాట్లాడడం సిగ్గు చేటన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసే అవాకులు, చివాకులు ఇకనైనా మానుకొని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ జిలకర మహేష్,యూత్ నాయకులు క్రాంతి,చంద్ర కిరణ్,సాయి కృష్ణ,మణి,శివ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్-143 నియోజకవర్గ అధ్యక్షుడిగా వి. శ్రీనివాస్ రావు.



పరిగి, ఆగస్టు 6(విజన్ ఆంధ్ర): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజే ఎ-143) పరిగి నియోజకవర్గ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు వి. శ్రీనివాస్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్, రాష్ట్ర నాయకుడు ఆసిఫ్, జిల్లా కో-కన్వీనర్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, రాము, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్ నియమితులయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షుడు వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకాల సందర్భంగా జర్నలిస్టు మిత్రులు, సంఘ సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెవెన్యూ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

పరిగి, ఆగస్టు 6(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని దోమ మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అధికారులు కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నర్సిములు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ కి ఘన నివాళులు అర్పించారు.

# విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలి

**- బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ అంబర్ కిశోర్ ఝా**

**- పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**



బెల్లంపల్లి, ఆగస్టు 6 విజన్ ఆంధ్ర : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా గురువారం బెల్లంపల్లి సబ్‌డివిజనల్ (ఏసీపీ) కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఏసీపీ కిరణ్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి సీపీకి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణతో పాటు వివిధ విభాగాలను పరిశీలించిన సీపీ, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

డివిజన్ పరిధిలో దర్యాప్తులో ఉన్న కేసులు, వాటి పురోగతి, నిందితుల అరెస్టులు, ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద నమోదైన కేసులు, పెండింగ్ కేసుల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌కు కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యమైన దర్యాప్తుతో కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజల్లో పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వానికి తావివ్వొద్దని సూచించారు. నేరాల నియంత్రణలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

సివిల్ భూ వివాదాల్లో పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకోకుండా చట్టపరమైన విధానాల ప్రకారమే వ్యవహరించాలని సూచించారు. రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్‌తో పాటు సీఐ లు హనోక్, శ్రీనివాస్, దేవయ్య, బెల్లంపల్లి ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

-డి. గిరి వర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

-పార్టీ బలోపేతానికి సమర్థ నాయకత్వం అందించాలని అభిలాష

- కార్యకర్తలకు అండగా నిలిచి విజయపథంలో నడిపించాలని సూచన

- పలువురు సీనియర్ నాయకుల అభినందనలు



కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన డి. గిరి వర్ధన్ రెడ్డి ని పలువురు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. వారి నాయకత్వంలో మేడ్చల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావాలని, సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్ఠం చేస్తూ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలతో పార్టీని విజయపథంలో ముందుకు నడిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకురాలు ఝాన్సీ, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి, రమేష్ వేముల, పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొని డి. గిరి వర్ధన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

చివరగా గిరి వర్ధన్ రెడ్డి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని, పార్టీ మేడ్చల్ జిల్లాలో మరిన్ని విజయాలను నమోదు చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# మాజీ కౌన్సిలర్ వంశీకృష్ణరెడ్డి జయంతి..

## సేవా కార్యక్రమాలు, అన్నదానం

బెల్లంపల్లి, ఆగస్టు 6 విజన్ ఆంధ్ర : మాజీ కౌన్సిలర్ కీర్తిశేషులు తోడే వంశీకృష్ణరెడ్డి జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారి సోదరుడు తోడే వెంకట కృష్ణారెడ్డి సహకారంతో అంబేద్కర్ కాంటా చౌరస్తాలోని పల్లెటూరి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 150 మందికి భోజనం అందించారు. స్థానికులు, ప్రయాణికులు, నిరుపేదలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ కీర్తిశేషులు తోడే వంశీకృష్ణరెడ్డి జయంతిని సేవా కార్యక్రమాలు, అన్నదానంతో నిర్వహించడం ఆయనకు అర్పించే గొప్ప నివాళి అని అన్నారు. సమాజంలో పేదలు, నిరుపేదలకు అండగా నిలిచే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు నిర్వాహకుడు తోడే వెంకట కృష్ణారెడ్డిని అభినందించారు. వంశీకృష్ణరెడ్డి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మహాదానమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల ద్వారా కీర్తిశేషులు తోడే వంశీకృష్ణరెడ్డి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుకోవాలని పలువురు కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు దావా రమేష్, కౌన్సిలర్లు నిచ్చకోల వంశీ, రామ్మూర్తి, నాయకులు పీక లక్ష్మణ్, కంకటి శ్రీనివాస్, నీలి కృష్ణ, లెంకల సన్నీ యాదవ్, పసులేటి వెంకటేష్, లక్కాకుల సన్నీ, శంకర్ సింగ్, మదర్‌బోయిన వేణుగోపాల్, ఎర్ర రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## పెంట్లవెల్లి జెడ్పీ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

పెంట్లవెల్లి, ఆగస్టు 6: (విజన్ ఆంధ్ర) : పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ మారుపాకుల చిట్టెమ్మ ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ మాట్లాడుతూ, విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకువచ్చారని, అలాంటి బియ్యాన్ని వెంటనే రిటర్న్ పంపించి, నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఆమె సూచించారు. అలాగే తప్పనిసరి మెనూను పాటించాలని, విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం వంటగదికి వెళ్లి నేరుగా వంటలను పరిశీలించిన చిట్టెమ్మ, నాణ్యతతో కూడిన వంటలు చేయాలని వంట సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో పాఠశాల సిబ్బంది, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన గంగవ్వ దొరికింది



మందమర్రి, ఆగస్టు 6 (విజన్ ఆంధ్ర) : తప్పిపోయిన పెద్దవ్వ తల్లి గంగవ్వ ఆచూకీ కోసం పోలీసులు,ఫారెస్ట్ అధికారులు కష్టపడి గుర్తించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలోని బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ జాతరకు మొక్కులు చెల్లించుకొనేందుకు గురువారం వచ్చిన గంగవ్వ ఒక్కసారిగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. తక్షణమే రంగంలోకి దిగిన రామకృష్ణాపూర్ ఎస్సై జాడి శ్రీధర్,సిబ్బంది,ఫారెస్ట్ అధికారులు సంయుక్తంగా వెతికి మరి రాత్రి 8 గంటలకు గంగవ్వను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా పోలీసులకు,ఫారెస్ట్ అధికారులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు

లింగాపూర్ ఆగస్టు 6(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాలికలకు గురువారం వైద్య శిబిరం నిర్వహించి అనంతరం బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్య అధికారి అనిత,మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రతంగా. ఉండాలి పాఠశాల ఆవరణ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్,దత్తారం, ఏఎన్ఎం సంధ్యారాణి. సంతోష్. ఆశా వర్కర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# "ఆరు దశాబ్దాల ఉద్యమ స్ఫూర్తి నేటికీ సజీవం"

### - జయశంకర్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ ఎస్పీ నివాళి...

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, ఆగస్ట్ 06,విజన్ ఆంధ్ర: "తెలంగాణ అంటే ఒక ప్రాంతం కాదు, ఒక ఆత్మగౌరవ పోరాటం. ఆ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్"

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణం పోసిన సిద్ధాంతకర్త జయశంకర్ సార్ జయంతిని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఘనంగా నిర్వహించింది. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

"జీవితమే ఉద్యమం"

జయశంకర్ గురించి ఎస్పీ జానకి మాట్లాడుతూ, "ఆయన తన యావత్ జీవితాన్ని తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం అంకితం చేశారు. ఆరు దశాబ్దాల పాటు ఓపికగా, నిబద్ధతతో రాష్ట్ర ఆవశ్యకతను దేశం ముందు ఉంచారు. అలాంటి అంకితభావం నేటి ప్రభుత్వ ఉద్యోగులకు, ముఖ్యంగా పోలీసు వ్యవస్థకు ఆదర్శం" అని అన్నారు.



"పోలీసు సేవలకు కొత్త దిశ"

జయశంకర్ ఆశయాలను పోలీసు విధుల్లో ఆచరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. "ప్రజలకు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా సేవలు అందించాలి. ప్రతి పౌరుడిలో నమ్మకం కలిగించడమే మన లక్ష్యం కావాలి. అదే జయశంకర్ సార్ కు మనమిచ్చే నిజమైన నివాళి" అని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఈ నివాళి కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, ఏఓ రుక్మిణీ భాయ్, ఆర్ఐ అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు సత్యం, రాములు తో పాటు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో వ్యసన ముక్తి ప్రతిజ్ఞ కార్యక్రమం

పరిగి, ఆగస్టు 6(విజన్ ఆంధ్ర ): నశా ముక్త్ భారత్ అభియాన్ మరియు మిషన్ స్పందన్ కార్యక్రమంలో భాగంగా గురువారం పరిగి పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో బ్రహ్మ కుమారీస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యసన ముక్తి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మద్యం, పొగాకు, గుట్కా, మాదకద్రవ్యాలు వంటి అన్ని రకాల వ్యసనాలకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కళాశాల ప్రతినిధులు వ్యసనాలు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యసనాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక మరియు ఆర్థిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో అన్నప్రసాద వితరణ

### - భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు

చేవెళ్ల, ఆగస్టు 06 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శిరిడి సాయిబాబా మందిరంలో గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు అమిత్ పాండే ఆధ్వర్యంలో కాకడ ఆరతి, అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చనలు, సాయిబాబా అష్టోత్తర శతనామ పూజ, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం సాయినామ సంకీర్తనతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. చేవెళ్లతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని సాయిబాబాను దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి గురువారం ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు అర్థ శేఖర్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.

# జోగిపేట గవర్నమెంట్ హాస్పిటల్లో బినామి వైద్యులు..

సంగారెడ్డిడెస్క్, విజన్ఆంధ్ర: వైద్యోనారాయణో అంటు డాక్టర్ని పూజిస్తారు. ప్రాణాలు పోసే ప్రత్యక్ష దైవంగా భావిస్తారు. అలాంటిది వైద్య వృత్తికే మచ్చ తెచ్చే విధంగా కొందరు వైద్యులు వ్యవహరిస్తున్నారు. ఇదే కోవకు చెందింది జోగిపేటలోని వంద పడకల గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్. గురువారం సాయంత్రం డ్యూటిలో ఉండాల్సిన వైద్యులు డాక్టర్ రమేష్ గైర్హజరు అయ్యాడు. ఆయన స్థానంలో మరో వ్యక్తి రవికుమార్ని ఏర్పాటు చేశాడు. సమాచారం అందుకున్న విజన్ఆంధ్ర రిపోర్టర్ అతన్ని ప్రశ్నించగా డ్యూటి డాక్టర్ని తానే నంటు రవికుమార్ సమాధానమిచ్చాడు. నిబంధనల ప్రకారం అప్రాన్ కూడా వేసుకోలేదు. ఫోటోలు తీస్తుండగా అభ్యంతరం తెలిపాడు. గత ఆరు మాసాల క్రితం స్వయాన మంత్రి దామోదర్ తనిఖీ చేయగా ఒక్క డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉండటంతో ఆసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే కమీషనర్కు ఫోన్ చేసి పూర్తి నివేదిక అందించాలని ఆయన ఆదేశించారు. అయినప్పటికి డాక్టర్ల తీరులో ఎలాంటి మార్పు రాలేదని ఈ సంఘటన స్పష్టం చేసింది. గత ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జోగిపేటకు వచ్చిన సందర్భంగా ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీచేసింది. అపుడు 13 మంది వైద్యులు గైర్హాజరు అయ్యారు. వారికి షోకాజ్ నోటీసులు జారి చేశారు. జోగిపేట ప్రాంతాన్ని హెల్తుహబ్గా మార్చేందుకు మంత్రి దామోదర్ అహర్నిషలు




జోగిపేటలోని ఏరియా ఆసుపత్రి.

కృషి చేస్తుంటే వైద్యుల పనితీరు ఆయన కాళ్లకు బంధం వేస్తున్నట్లు, మచ్చ తెచ్చే విధంగా ఉంది.

హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య వివరణ:

గురువారం డ్యూటిలో ఉండాల్సి వైద్యుల రమేష్ స్థానంలో మరో వ్యక్తి రవి విధులో ఉన్నట్లు తెలిసింది. శుక్రవారం తాను ఆసుపత్రిలో విచారించగా రవికుమార్ విధులు నిర్వహించినట్లు తేలినట్లు చెప్పింది. ఈ విషయంలో డాక్టర్ రమేష్కు షోకాజ్ నోటీసు ఇవ్వనున్నట్లు చెప్పింది. ఆయన వివరణ తర్వాత జిల్లా అధికారులకు నివేదిస్తానన్నారు. డ్యూటిలో ఉండాల్సిన డాక్టర్ రమేష్ స్థానంలో మరో వ్యక్తి విధులు నిర్వహించడం తప్పిని ఒప్పుకున్నారు.